ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 2-04-2026 పేజీలు : 16



## ఒంటిమిట్ట శ్రీ కోదండరామునికి సతీసమేతంగా పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

ఒంటిమిట్ట, ఏప్రిల్ 01( విజన్ ఆంధ్ర) ఒంటిమిట్ట లోని శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.శ్రీ నారా చంద్రబాబు నాయుడు సతీ సమేతంగా ఆలయంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గౌ.ముఖ్యమంత్రి దంపతులకు టిటిడి చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి బోర్డు సభ్యులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎంకి శేషవస్త్రం అందించి వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, ఒంటిమిట్ట రాములవారి చిత్రపటం అందజేశారు.

## లేబర్ కోడ్ల రద్దు డిమాండ్‌తో బ్లాక్ డే

- ప్రగతి నగర్‌లో సిఐటియు నిరసన
- కేంద్ర విధానాలపై మండిపాటు

3 పేజీలో..

## నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికుల గళం

- షాపూర్ నగర్‌లో భారీ నిరసన ర్యాలీ
- ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో నల్లజెండాలతో
- ప్రదర్శన్న పాత కార్మిక చట్టాల అమలు కోరుతూ నేతల డిమాండ్

10 పేజీలో...

## గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదు

-మజీదు ప్రహరీ గోడకు రూ.5 లక్షల నిధులు మంజూరు

-స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



8 పేజీలో...

## పి ఎం ఐ ఎస్ ఇంటర్ షిప్ రౌండ్

# పైలెట్ ప్రాజెక్టు బ్రోచర్ ఆవిష్కరణ

**పథకం విద్యార్థులు యువతకు కొత్త వరవడి**

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి**



విజన్ ఆంధ్ర(01) హైదరాబాద్ : తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి ప్రధాన మంత్రి ఇంటర్ షిప్ పథకం రౌండ్ పైలెట్ ప్రాజెక్టు విస్తరణకు సంబంధించిన బ్రోచర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ, పిఎంఐఎస్ పథకం విద్యార్థులకు పరిశ్రమ అనుభవాన్ని అందించడంలో ప్రాయోగిక విద్యను బలోపేతం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు, ఈపథకం ద్వారా విద్యారంగం మరియు పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి యువతలో ఉపాధి అవకాశాలు మరియు నైపుణ్యాలను పెంపొందించ వచ్చని, విద్యార్థు లందరూ ఈపథకాన్ని సద్వినియోగం చేసుకొని గరిష్ట ప్రయోజనం పొందాలని కోరారు, ఉన్నత విద్యా మండలి తరఫున ఇంటర్న్‌షిప్‌లు అనుభవా ధారిత అభ్యాసం పరిశ్రమ అను సంధానానికి పూర్తి మద్దతు ఉంటుందని, ఈపథకం అమలుపై ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించి, దాని పురోగతిని పర్యవేక్షిస్తూ విద్యార్థులకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు, ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం విద్యార్థులకు నిర్మాణాత్మక ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పించి వారికి ప్రత్యక్ష అనుభవం వృత్తి నైపుణ్యాలు మరియు భవిష్యత్ ఉపాధి అవకాశాలకు సిద్ధం కావడంలో దోహద పడుతుందని, ఈసమావేశం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులను పరిశ్రమలతో అనుసంధానం చేయడం కాగా, పరిశ్రమ విద్యా సంస్థల భాగస్వామ్య పురోగతిని సమీక్షించేందుకు సంబంధిత భాగ స్వాములతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు, ఈకార్యక్రమంలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ సత్యపాల్ సింగ్, తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల కమిషనర్ జె. నిఖిల్ చక్రవర్తి సమన్వయంతో, మరియు జె. రాజేశ్వర్ రెడ్డి సంయుక్త సంచాలకులు (పరిశ్రమలు) మరియు డైరెక్టర్, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ శ్రీమతి జి.హరిని, డా.చంద్రశేఖర్, వంశీధర్ రెడ్డి, అధికారులు, తెలంగాణ లాజిస్టిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సెంటర్ హెడ్ శ్రీమతి మధురాణి శిఖారే, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రికర్ అనుముల పాల్గొన్నారు

గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ఎన్నో ఏండ్ల

## కల నెరవేరిన వేళా

**అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామంలోనే బియ్యం పంపిణీ**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన గ్రామ సర్పంచ్ భూక్య కృష్ణ నాయక్**



10 పేజీలో...

## దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దివాకరావు

దండేపల్లి ఏప్రియల్ 1(విజనాంధ్ర) దండేపల్లి మండలంలో ఇటీవల గాలీ వాన భీబచ్చానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటలను మాజీ ఎమ్మెల్యే దివాకరావు బుధవారం పరిశీలించారు.నాగ సముద్రం. లింగాపూర్ వెంకటాపూర్ .కొండాపూర్ ధర్మారావు పేట. గ్రామాలలో.పర్యటించారు. రైతులను పరమార్శించారు. ఎకరానికి ముప్పై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు చుంచు శ్రీనివాస్. పసర్థి అనిల్. రేణి శ్రీనివాస్. బచ్చల అంజన్న పతిపాక శ్రీనివాస్.ఉస్మాన్ఖాన్. నజీర్. గొట్ల భూమన్న తదితరులు పాల్గొన్నారు



# ఎండాకాల దాహం తీర్చేందుకు ముందడుగు

## - రావులపల్లిలో చలివేంద్రం ప్రారంభం



తుంగతుర్తి ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర) తుంగతుర్తి మండలంలోని రావులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండాకాలం తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా, ప్రయాణికులు మరియు కార్మికులకు చల్లని నీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో గ్రామస్తులు, ముఖ్యంగా రోజువారీ కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో చలివేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించాలని భావించామని తెలిపారు.గ్రామంలోని ప్రధాన కూడలి బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ శుద్ధమైన తాగునీరు అందించబడుతుందని, ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా, నీటి వృథాను నివారించాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ అజిత ప్రసాద్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు. గ్రామంలో ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత చేపడతామని సర్పంచ్ హామీ ఇచ్చారు.



## చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ తొలగింపు మరమ్మతులు

అందోల్ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) మెదక్ జిల్లా అల్లాదుర్గం లో బుధవారం చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ లు తొలగించి వాటి స్థానంలో వేరే ట్రాన్స్ఫార్మర్లను లైన్ మెన్లు సిబ్బంది బిగించడం జరిగింది.రేపటినుండి గ్రామంలో దేవాలయాలకు ఘనంగా బోనాలు పండుగ నిర్వహించడానికి సిద్ధం అవుతుండగా మరోవైపు జాతర సమయంలో దగ్గర ఉండడంతో ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఏర్పడకుండా ఉండడానికి ప్రజలకు విద్యుత్ సమస్యలు తొలగించాలని ఉద్దేశంతో నేడు చెడి పోయిన ట్రాన్స్ఫార్మా ను తొలగించి వాటి స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మరములు అమర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో లైన్ మెన్లు రమేష్ నాయక్ రామకృష్ణ ప్రభాకర్ మొగులయ్య లు సర్పంచులు ఫోరం ఉపాధ్యక్షుడు మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- నందిగామ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం.
- మాకు సొంతింటి కల నెరవేరింది.చాల సంతోషంగా ఉంది ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు కోమటి గీత వినోద్.
- ఇంటి యజమాని గీత వినోద్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.

నందిగామ:ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర న్యూస్) : తెలంగాణలో ఇందిరమ్మ లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదల సొంతింటి కల సాకారం అవుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని నందిగామ మండల కేంద్రంలో బుధవారం స్థానిక సర్పంచ్ కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో కోమటి గీత వినోద్ దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు నిర్వహించి ఇందిరమ్మ ఇంటిని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో పేదల సొంత ఇంటి కల సాకారం చేస్తూ,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు మహత్తరంగా జరుగుతున్నాయనీ అన్నారు.సొంత ఇల్లు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కొత్త వస్త్రాలు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గీత వినోద్ మాట్లాడుతూ మేము ఏళ్ల తరబడి పెంకుటిల్లులో ఉండేవాళ్ళం.వర్షానికి ఇల్లు కురిసేది,గత పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న మమ్మల్ని పట్టించుకోలేదు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందని, తమ సొంతింటి కల నెరవేరిందని,చాల సంతోషంగా ఉందని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు కోమటి గీత వినోద్ సంతోషం వ్యక్తం చేశారు.మమ్మల్ని గుర్తించి ఇల్లు కట్టించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు,ఉపసర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పిట్టల రాములు,నాయకులు జిల్లెల బాల్ రెడ్డి,ఏదిరే శ్రీకాంత్ గౌడ్,జంగయ్య గౌడ్,లింగం గౌడ్,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



నిజామాబాద్ఏప్రిల్ 01:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ రూరల్ లో గుర్తు తెలియని వాహనం ఢీకొని రహమాన్ 34 అనే యువకుడు మృతి చెందినట్లు స్థానిక ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం రహమాన్ స్వగ్రామం హొన్నాజీపేట్ అని సిరికొండ మండల కేంద్రంలో లతీఫ్ టీపాయింట్ లో పనిచేస్తున్నాడని రోజు లాగే మార్చ్ 31 న పనులు ముగించుకొని స్వగ్రామం బయలుదేరాడని, గడ్కోల్ గ్రామ శివారులోకి రాగానే ఎదురుగా గుర్తు తెలియని వాహనము ఢీకొట్టడం తో తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పోలీస్ విచారణ జాప్యం ఎందుకు?

- బడ వ్యాపారవేత్త హస్తం ఉందని గ్రామంలో చర్చ...
- పోలీసులు నిక్కచ్చిగా దర్యాప్తు చేసి, తవ్వక ముఠాను గుట్టును రట్టు చేయాలి...
- ముఠా వెనుక బడా వ్యాపారి హస్తం?
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమురయ్య...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 1) మొలంగూర్ గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలపై పోలీసు విచారణ జాప్యం ఎందుకు, గుప్త నిధుల తవ్వకాల ముఠావెనుక మండల బడా వ్యాపారవేత్త హస్తం కూడా ఉన్నట్లు గ్రామంలో చర్చ జరుగుతుందని, బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం కొమురయ్య మాట్లాడుతూ, ఏప్రిల్ 24వ తేదీన కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట మండలం మొలంగూర్ గ్రామంలో మిట్ట మధ్యాహ్నం రెండు వాహనాల్లో వచ్చి రెండు రోజులపాటు ఖిల్లా సమీపంలోని నివాస గృహాల వద్ద వాహనాలు నిలిపి, నివాస గృహాల ప్రజలకు అంతరాయం, భయభ్రాంతులకు లోన్ కావడంతో, నివాస గృహాల ప్రజలు గ్రామ సర్పంచ్ పూదరి రాజుకు సమాచారం అందించగా సర్పంచ్ రాజు కేశవపట్నం పోలీసులకు సమాచారం అందించడంతో, కేశవపట్నం ఎస్ ఐ కట్కూరి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాత్రి తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనుమానం వచ్చిన గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ పూదరి రాజు ఏప్రిల్ 25వ తేదీన మొలంగూర్ గ్రామంలో మల్లంగు షావలి దర్గా దూద్ బావికి, సమీపంలో ఖిల్లా చుట్టూ పరిసరాల్లో పరిశీలించగా ఖిల్లాలో దూద్ బావికి వెళ్లే రోడ్డు ప్రక్కనే ఓ గుంత కనిపించగా, అట్టి విషయాన్ని గ్రామ సర్పంచ్ పూదరి రాజు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డికి సమాచారం అందించగా, మార్చి 28న కేశవపట్నం ఎస్సై సమాచారం మేరకు










జిల్లా పురావస్తు శాఖ అధికారి స్పందించి, గుప్త నిధుల తవ్వకాలపై జిల్లా పురావస్తు శాఖ, సహాయ అధికారి రవితేజ, ఎస్సై శేఖర్ రెడ్డి, క్షేత్రస్థాయి పరిశీలనకు పంపించినట్లు పేర్కొన్నారు. రవితేజ కూడా గుప్త నిధుల తవ్వకాలు నిజమేనని అనుమానం వ్యక్తం చేసినట్లు తమకు సమాచారం ఉందని, గుప్త నిధుల తవ్వకాల కోసం గ్రామంలో ఓ ముఠా ఏర్పడి తవ్వకాలు చేస్తుందని ఆ ముఠాకు గ్రామంలో బడా వ్యాపారి అండగా ఉండి గుప్త నిధుల తవ్వకాలకు నిధులు సమకూర్చున్నట్లు, గ్రామస్తులు గ్రామంలో చర్చించుకోవడం జరుగుతుందని, ఈ ముఠా వెనుక మండలంలో బడా వ్యాపారిగా, వివిధ శాఖలను ప్రభావితం చేసే వ్యక్తి చెప్పు చేతల్లో, గుప్తనిధుల విచారణ జరుగుతున్నట్లు గ్రామస్తులు అంటున్నారని ఆరోపించారు.వ్యాపారవేత్త హస్తం కూడ ఉన్నట్లు గ్రామస్తులు అంటున్నారని, ఇప్పటికైనా పోలీసులు నిక్కచ్చిగా వ్యవహరించి, గుప్తనిధుల తవ్వకాలపై దర్యాప్తును అలసత్వం చెయ్యకుండ, దర్యాప్తు వేగవంతం చేసి, గుప్త నిధుల తవ్వకాలు చేస్తున్న వ్యక్తులపై వారికి అండగా ఉండే బడ వ్యక్తులను గుర్తించి చట్ట పరగా శాఖ పరంగా తగిన చర్యలు తీసుకొని గ్రామస్తులకు తగిన న్యాయం చేస్తూ గ్రామ పేరు ప్రఖ్యాతలు కాపాడాలని, ఆ ముఠా సభ్యులు గ్రామంలో మరో ఏ అఘాయిత్యం చేసుటానికి సిద్ధమవుతున్నారని, గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారని, ఇప్పటికైన పోలీసు ఉన్నతాధికారులు, పురావస్తు శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖ అధికారులు, స్పందించి మొలంగూర్ పేరు ప్రఖ్యాతులు కాపాడి, గ్రామంలో పురాతనమైన కట్టడాలను ధ్వంసం చేస్తు, గుప్త నిధులు తవ్వకాలు చేస్తున్న ముఠాను గుర్తించి, చట్టపరంగా న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము, లేకుంటే నిర్లక్ష్యం చేస్తే ఆందోళన చేస్తామని కొమురయ్య హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మొలంగూర్ గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, గ్రామస్తుల ఆధ్వర్యంలో వినతి పత్రాలను కూడా అందజేసినట్లు ఈ సందర్భంగా కొమురయ్య గుర్తు చేశారు. కరీంనగర్ ముద్దుబిడ్డ, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ప్రత్యక్షంగా కలిసి, గ్రామంలో గుప్త నిధుల తవ్వకాల గురించి వివరించి, గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక జీవోను విడుదల చేసేందుకు కృషి చేయాలని గ్రామస్తులు ఆధ్వర్యంలో త్వరలో ఓ వినతి పత్రాన్ని కూడా అందించుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కొమురయ్య వెల్లడించారు.

# శ్రీనిధి' నిధుల మాయాజాలం..

## చనిపోయిన వీవో చుట్టూ ముదురుతున్న మిస్టరీ!



పెన్ పహాడ్, ఏప్రిల్ 1 ( విజన్ ఆంధ్ర ) శాంతియుతంగా సాగుతున్న ఆ గ్రామంలో ఒక్కసారిగా 'లక్షల' లెక్కలు కలకలం రేపాయి. ఐదేళ్ల కాలం.. 46 మంది మహిళలు.. అదృశ్యమైన లక్షల రూపాయలు! వీటన్నింటికీ కేంద్ర బిందువుగా ఉన్న వ్యక్తి ఇప్పుడు ప్రాణాలతో లేకపోవడంతో ఒక చిక్కుముడిగా మారింది.

ఏం జరిగింది?

గ్రామ సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన 'సంఘం బంధం' సోషల్ ఆడిట్ ఒక సంచలన విషయాన్ని బయటపెట్టింది. 2018 నుండి 2023 మధ్య కాలంలో జరిగిన శ్రీనిధి రుణాల చెల్లింపుల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో అప్పటి వీవో–1 లలితమ్మ పాత్రపై ఇప్పుడు నీలినీడలు ముసురుకున్నాయి.

అప్పు తీరిందా? ఆవిరైందా?

రికార్డుల ప్రకారం.. సుమారు 46 మంది మహిళలకు 27 లక్షల రూపాయల మేర రుణాలు మంజూరయ్యాయి. వడ్డీతో కలిపి అది ఇప్పుడు 29 లక్షలకు చేరింది. ఇందులో ఎక్కువ భాగం రికవరీ అయినప్పటికీ, ఇంకా 2 లక్షల రూపాయల మేర లోటు కనిపిస్తోంది. సరిగ్గా ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది!

మృతురాలిపై ఆరోపణలు.. బాధితుల గళం:

"మేము డబ్బులు కట్టేశాం.. మా దగ్గర రశీదులు ఉన్నాయి!" అంటూ ఆ 46 మంది మహిళలు అధికారుల ముందు తెగేసి చెప్పారు. తాము కట్టిన డబ్బులను అప్పటి వీవో లలితమ్మ సకాలంలో బ్యాంకులో జమ చేయలేదని, ఆమె నిర్లక్ష్యం వల్లే ఈ బకాయిలు కనిపిస్తున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలకు సమాధానం చెప్పాల్సిన లలితమ్మ ప్రస్తుతం మరణించి ఉండటంతో, ఆ డబ్బులు ఎటు వెళ్ళాయి? ఎవరు బాధ్యులు? అనే ప్రశ్నలు మిగిలిపోయాయి.

అధికారులకు సవాల్:

మరణించిన వ్యక్తి నుండి రికవరీ సాధ్యం కాకపోవడంతో, ఈ చిక్కుముడిని ఎలా విప్పాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. డీఆర్పీ రజిత, ఎస్ఆర్పీ మౌనికలు రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ అక్రమాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దాసరి అంజయ్య, సీసీ పద్మ, ఆశ, షేక్ అలీమా, మామిడి లక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొని రికార్డులను పరిశీలించారు.

# లేబర్ కోడ్ల రద్దు డిమాండ్‌తో బ్లాక్ డే

### - ప్రగతి నగర్‌లో సిఐటియు నిరసన

### - కేంద్ర విధానాలపై మండిపాటు




బాచుపల్లి, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర); బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతి నగర్‌లో కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం బ్లాక్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐటియు బాచుపల్లి మండల కమిటీ చేపట్టగా, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కోడ్లను తీసుకురావడం కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. ఈ కోడ్లు అమల్లోకి వస్తే 47 కోట్ల అసంఘటిత రంగ కార్మికులు, 25 కోట్ల సంఘటిత రంగ కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారని పేర్కొన్నారు. కార్మిక వర్గం స్వాతంత్ర్యానికి ముందు నుంచే అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఈ కోడ్లు నిర్వీర్యం చేస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే హక్కు, సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కును ప్రభుత్వం అణచివేస్తోందని ఆరోపించారు. బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ దిగజారుతోందని, నిరుద్యోగం పెరుగుతోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అదానీ, అంబానీలకు అనుకూలంగా రైల్వేలు, విమానాశ్రయాలు, బ్యాంకులు, బీమా, టెలికాం వంటి కీలక రంగాలను అప్పగించడం ప్రజలకు నష్టం కలిగిస్తోందని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలపై కూడా ఆయన మండిపడ్డారు. రైతుల పోరాటాల ఫలితంగా మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నప్పటికీ, ప్రభుత్వం ఇంకా రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం వంటి చర్యలు రైతు, కార్మిక వర్గాలపై మరింత భారం మోపుతున్నాయని తెలిపారు.

ఈ డిమాండ్లు నెరవేర్చని పక్షంలో రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి. శంకర్, దేవా, కవిత, నరేష్, కిషోర్ నాయక్, శ్రీనివాస్, స్వామి, జయమ్మ, పరశురాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక సభలు ప్రజలకు దోహదం కావాలి

తుంగతుర్తి, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో బుధవారం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామస్థాయి నుంచి ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఈ ప్రణాళికలో భాగంగా పది వారాల పాటు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తూ పరిసరాల పరిశుభ్రత, గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతి వారానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఎంపిక చేసి వారోత్సవాల రూపంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రజలు ఈ సభలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. ప్రభుత్వం గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. అలాగే మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న, బిక్షపతి, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మాగి శంకర్, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కుక్కల దాడిలో గాయపడిన లేడీ జింక పిల్ల

## ప్రథమ చికిత్స అందించిన వెటర్నరీ డాక్టర్ రాజు



అందోల్ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామంలో బుధవారం అడవి ప్రాంతం నుండి పంట పొలాల్లో మేత మెయ్యడానికి వచ్చిన లేడీ జింక పిల్లను ఒక్కసారిగా కుక్కలు వెంబడించడంతో లేడీ జింకపిల్ల కుక్కల దాడి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో కుక్కలు కాళ్లకు కరవడంతో గాయాల పాలైన లేడీ జింక పిల్ల ఒక్కసారిగా కుక్కల నుండి తప్పించుకొనిగ్రామంలోకి పరుగులు తీసింది.కుక్కల దాడిలో గాయపడిన లేడీ జింక పిల్ల గాయాలతో అలమటిస్తున్న గ్రామస్తులు చూసి వెంటనే డాక్టర్ వెటర్నరీ రాజు లేడీ జింకపిల్లకు చికిత్స అందించారు. సమయానికి అందించిన వైద్యంతో జింకపిల్ల ప్రాణాపాయం నుంచి బయటపడింది.

# ఒకే ఆలయంలో సర్వదేవతల విగ్రహ ప్రతిష్టాపన

### - చింతల్‌లో భక్తి పరవశం

### ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి, సానుకూలతను తీసుకొస్తాయి

### - ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ పరిధిలోని ఎన్ఎల్బి నగర్‌లో గల శ్రీ గణపతి శివలింగం, అభయాంజనేయ, దుర్గామాత, దత్తాత్రేయ, నవగ్రహ నాగదేవత ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఒకే ఆలయంలో సర్వదేవతలు కొలువై ఉండటం అరుదైన విషయం అని తెలిపారు. దైవారాధన ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, సమాజంలో సానుకూల వాతావరణం నెలకొల్పడంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బస్వరాజు, సాయి గురుస్వామి, నాయకులు శేఖర్ రావు, కేపీ వెంకటేష్, ప్రకాష్, సాయి నేత, ప్రసాద్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకతో ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల్లో భక్తి భావం మరింతగా పెరిగింది.

# ఘనంగా అయ్యప్ప స్వామికి అభిషేకములు



## శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

నేరేడుచర్ల ఏప్రిల్ 01 విజన్ ఆంధ్ర : నేరేడుచర్లలో బుధవారం ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం సందర్భంగా మన నేరేడుచెర్ల అయ్యప్ప స్వామికి అభిషేకములు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీనివాస్ , అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి , నాగండ్ల శ్రీధర్, లక్ష్మారెడ్డి, యామినివీరయ్య దొంత రెడ్డి వెంకటరమణ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ , గణేష్ రెడ్డి , పూర్ణచంద్రారెడ్డి సత్యనారాయణ రెడ్డి దుర్గారావు ,కిషోర్ , సురేష్ , సంధ్య ,సీతమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించాలి

## -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 01, (విజన్ ఆంధ్ర) : రాజకీయాలకతీతంగా ప్రజలందరూ గ్రామాభివృద్ధికి సహకరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుదవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి గుడి ద్వితీయ వార్షికోత్సవానికి హాజరయ్యారు. గ్రామస్తులు తీసుకువచ్చిన నీళ్లతో అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీర్వాదలు ఇప్పగూడెం గ్రామ ప్రజలందరిపై నిండుగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. మంచి మనసుతో పెద్దమ్మ తల్లిని కొలిస్తే ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ముదిరాజ్ కులస్తులకు ఆలయ సమీపంలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నెల రోజులలో 10లక్షల రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అక్కపెల్లిగూడెం క్రాస్ నుండి సత్రంకుంట వరకు వర్షాకాలం లోపు సిసి రోడ్డు నిర్మాణం చేస్తానని అన్నారు. ఇప్పగూడెం గ్రామానికి మొదటి విడతలో 53ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశానని రెండవ విడతలో మరో 50ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. ఇప్పగూడెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ముదిరాజ్ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బ్లాక్ డేగా నిరసన.. లేబర్ కోడ్స్‌పై గద్వాల ఎల్ఐసి ఉద్యోగుల ఆగ్రహం

గద్వాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేస్తూ లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి ఉద్యోగులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో లంచ్ అవర్ డెమో నిర్వహిం చారు ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి. రంగారావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే స్థిరమైన ఉపాధి అవకాశాలు దెబ్బతిం టాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉద్యోగులను తాత్కాలికంగా ఉపయోగించి విసర్జించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థల్లో అప్రెంటిస్ పేరుతో తాత్కాలిక నియామకాలు పెరుగుతున్నా యని తెలిపారు సమ్మె హక్కుపై పరిమి తులు విధించడం నోటీసు కాలాన్ని 15 రోజుల నుంచి 60 రోజులకు పెంచడం వంటి నిబంధనలు కార్మిక హక్కులకు విరుద్ధమని విమర్శించారు సంఘటిత రంగాలను బలహీనపరిచేలా ఈ కోడ్‌లు ఉన్నాయని పేర్కొన్నారు మహిళల పనివేళలు సాంఘిక భద్రత, బాల కార్మికుల అంశాల్లో స్పష్టత లేకపోవడం



ఆందోళన కరమన్నారు వర్కర్స్ కమిటీలు గ్రీవెన్స్ కమిటీలు ఏర్పాటు చేసినా వాటిపై యాజమాన్యాధిపత్యం ఉండటం వల్ల పారదర్శకత లోపిస్తుందని అభిప్రాయ పడ్డారు కార్మికుల హక్కులను దెబ్బతీసే ఈ కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1ను బ్లాక్ డేగా పాటించారు

ఈ కార్యక్రమంలో నర్సింగ్ పద్మావతి ఉదయ్ కుమార్ రాఘవేంద్ర, మల్లికార్జున్, శివశంకర్ అనిల్ కృష్ణ చైతన్య రంగయ్య సూరజ్ సుదర్శన్ శెట్టి శైలేష్ తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి పథకం... మహిళల జీవితాల్లో వెలుగులు

గద్వాల ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర) రాష్ట్రంలో మహిళల ఆర్థిక భారం తగ్గిస్తూ వారి ప్రయాణ సౌలభ్యాన్ని పెంచిన మహాలక్ష్మి పథకం విశేష స్పందన పొందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన ఈ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో అన్ని వర్గాల మహిళల్లో ఆనందం వ్యక్తమవుతోంది ఏడాదిన్నరలో కోట్లు దాటిన ప్రయాణం పథకం అమలు లోకి వచ్చినప్పటి నుంచి ఆర్టీసీ బస్సులు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా బంధువుల ఇళ్లకు వెళ్లలేకపోయిన వారు ఇప్పుడు స్వేచ్ఛగా ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రాలు, దూర ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రమే గత మార్చి 31 వరకు 1.73 కోట్లకు పైగా మహిళలు పల్లెవెలుగు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. ఈ ప్రయాణాల విలువ సుమారు రూ.62.80 కోట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు.

సత్సంబంధాలకు దోహదం ఈ పథకం కారణంగా మహిళలు బంధువులను తరచుగా కలుసుకునే అవకాశం పొందుతున్నారు పర్యటనలు తీర్థయా త్రలు పెరగడంతో కుటుంబ సంబంధాలు మరింత బలపడుతున్నాయి. విజ్ఞాన, విహార యాత్రలకు కూడా మహిళలు పెద్ద సంఖ్యలో వెళ్తున్నారు సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ప్రైవేట్ వాహనా ల్లో ఇబ్బందులతో ప్రయాణించాల్సిన పరిస్థితి తగ్గింది ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించే అవకాశం లభించడంతో మహిళల్లో విశ్వాసం పెరిగింది అన్ని వర్గాలకు ప్రయోజనం



విద్యార్థినుల నుంచి వృద్ధ మహిళల వరకు ఈ పథకం ప్రయోజనం చేకూరుతోంది. ఉద్యోగాలు రోజువారీ పనుల నిమిత్తం ప్రయాణించే వారికి ఇది ఎంతో ఉపయు క్తంగా మారింది ఖర్చులు తగ్గడంతో కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభిస్తోంది. మహిళల అభిప్రాయాలు మహాలక్ష్మి పథకం వల్ల స్వేచ్ఛగా ప్రయాణించ గలుగుతున్నా మని మహిళలు పేర్కొంటున్నారు గతంలో డబ్బుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని ఇప్పుడు ఎప్పుడైనా ప్రయాణించే అవకాశం రావడం ఆనందంగా ఉందని మల్దకల్ ముకుందరావు తెలిపారు.

## ధరూర్‌లో చలివేంద్రము ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో చలివేంద్రము ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ డి.ఆర్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రమును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బుధవారం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.వై. రామన్న, మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అయిజలో 9 ఎల్పీజీ సిలిండర్లు సీజ్, 7 మందిపై కేసులు

అయిజ ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) అయిజ మున్సిపాలిటీ పరిధిలో ఆహార భద్రత, గ్యాస్ వినియోగంపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. డీఎస్ఓ స్వామి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై అకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీల్లో అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మొత్తం 9 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 7 మందిపై కేసులు నమోదు చేశారు ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి దాడులు కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.



# అభినందనల వెల్లువ.. సమస్యల విన్నపం: నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డి

పెన్ పహాడ్, ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర ) : మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నూతన తహసిల్దార్‌గా రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన తొలిరోజే తహసిల్దార్‌కు క్షేత్రస్థాయి సమస్యలపై విన్నపాల పరంపర కొనసాగింది.

**ధాన్యం కొనుగోళ్లపై విన్నపం:** ధర్మపురం సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి తహసిల్దార్‌ను సన్మానించి, తమ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి (×ఖ్రూ) ద్వారా కాకుండా, గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న పిఎసిఎస్ (గ్రాూజూ) ద్వారానే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో సోమ్లా నాయక్, లక్ష్మణ్, సైదులు పాల్గొన్నారు.

**అసైన్డ్ భూములకు పట్టాలు:**

న్యూ బంజర హిల్స్ తండా సర్పంచ్ ధారావత్ కవిత రవీందర్ మాట్లాడుతూ.. తమ గ్రామంలోని పేదలు ఎన్నో ఏళ్లుగా అసైన్డ్ భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని, వారికి తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని విన్నవించారు.

**ప్రభుత్వ భూముల రక్షణ:**

ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చిన్న గార కుంట తండా సర్పంచ్ ధరావత్ వసంత శ్రీను కోరారు.

**జీపీఓ సంఘం సన్మానం:**

జీపీఓ మండల అధ్యక్షులు ఆదిత్య, సభ్యులు పిచ్చమ్మ, మధు తదితరులు తహసిల్దార్‌ను కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

**ఉపాధ్యాయుల సమస్యలు:**

పిఆర్‌టీయూ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సంద్యాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్, జిల్లా నేతలు అల్లాడి సత్యనారాయణ, చందా సైదిరెడ్డి తహసిల్దార్‌ను కలిసి సమస్యలపై చర్చించారు. అంతకుముందే మండల విద్యాధికారి నకిరేకంటి రవి ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయనను సన్మానించారు.

**ఎంఎస్పీ మద్దతు:**

ఎమ్మార్పీఎస్ మండల ఎంఎస్పీ అధ్యక్షులు గుగ్గిళ్ళ శాంసన్, రుణపంగా విజ్ఞాన్ తదితరులు తహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వినతులను స్వీకరించిన తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డి స్పందిస్తూ.. నిబంధనల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రాణాపాయ స్థితిలో వున్న వృద్ధురాలిని కాపాడిన రఘు

అనంతగిరి, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): కోదాడ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రక్తం తక్కువగా ఉండి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన ఎస్వీ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ గద్దె రఘు రక్తం అందించి కాపాడారు. కోదాడ కు చెందిన ఓ మహిళ రక్త హీనత సమస్యతో బాధపడుతుండగ ఈ విషయాన్ని స్వర్ణ భారతి ట్రస్ట్ వారి సమాచారం మేరకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు రక్తం అవసరమని తెలుసుకొని ఆమె ప్రాణాన్ని ఆయన కాపాడారు. వజ్రపు సక్కుభాయి(70) అనే మహిళ ఆరోగ్య పరిస్థితి బాలేక పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఈ క్రమంలో ఆమెకు రక్తం తక్కువగా ఉందనీ వైద్యులు చెప్పడంతో స్వర్ణ భారతి ట్రస్ట్ వారు సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి సమాచారం తెలుసుకుని "ఓ" పాజిటివ్ గ్రూపు రక్తం కావాలని గద్దె రఘును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి సదరు వ్యక్తికి రక్తం అందించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను కాపాడారు. ఈ క్రమంలో గద్దె రఘుకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. సకాలంలో రక్తం అందించి మానవతను చాటడం అభినందనీయం అన్నారు. ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వృద్ధురాలైన మహిళ ప్రాణాలు కాపాడడానికి ఆయన పూనుకోవడం పట్ల గ్రామస్తులు అభినందనలు వర్షం కురిపించారు. ఈ నేపథ్యంలో సకాలంలో సమాచారాన్ని అందించిన స్వర్ణ భారతి ట్రస్టు పని తీరు అభినందనీయం అని గ్రామస్తులు అన్నారు.

# కుత్బుల్లాపూర్ అభివృద్ధికి నూతన అడుగులు...

### - బస్తీలలో మల్టీపర్పస్ హాళ్లకు ప్రతిపాదనలు
### - జిల్లా కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి
### - అభివృద్ధి పనులపై వినతిపత్రం, సానుకూల స్పందన



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీల అభివృద్ధి దిశగా కీలక ముందడుగు పడింది. మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణానికి నిధుల కేటాయింపు సహా వివిధ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి బుధవారం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా బస్తీల్లో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన మల్టీపర్పస్ హాళ్ల నిర్మాణం, రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సదుపాయాల మెరుగుదల వంటి పలు అంశాలను ప్రస్తావించారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను అత్యవసరంగా చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రతిపాదిత అంశాలపై సానుకూలంగా స్పందించారు. సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి, సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం కావచ్చన్న ఆశాభావం స్థానిక ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రజా అవసరాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చినందుకు కొలన్ హన్మంత్ రెడ్డి చర్యలను పలువురు అభినందిస్తున్నారు.

# సహకార శాఖ నిబంధనలకు విరుద్ధంగా అప్పులు...

## డీజిల్ బంకులో సీఈఓ ఇష్ట తో ఉద్దెర ఖాతాలు..

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 1) ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార శాఖ నియమ నిబంధనలు ఉల్లంఘించి ,మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోగా విధులు నిర్వహిస్తున్న శనిగరపు సదయ్య ఇష్టానుసారంగానే పెట్రోల్ బంకులో ఉద్దెర ఖాతాలు పెట్టి రైతులకు ఆర్థికపోరాన్ని పెంచుతున్నారని, సంగం ఖాతాదారులు, రైతులు, ఈ సందర్భంగా ఖాతాదారులు రైతులు మాట్లాడారు. మార్చ్ 31న జరిగిన సర్వసభ సమావేశంలో, కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆముదాలపల్లి పెట్రోల్ డీజిల్ బంక్ లో ఓ గ్రానైట్ వ్యాపారికి సీఈవో సదయ్య ఇష్టానుసారంగా ఉద్దెర ఖాతా పెట్టి ,3 లక్షలకు పైన, ఖాతాదారులపై రైతులపై పెను భారం పెంచి, ఆర్థికంగా సంఘాన్ని నష్టాల్లోకి నెట్టారని ఆరోపించారు. సంఘం ఖాతాదారులకు, రైతులకు 1 రూపాయి నమ్మని, సీఈవో సదయ్య నిబంధనలకు విరుద్ధంగా, గ్రానైట్ వ్యాపారికి సహకార సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఉద్దెర ఖాతా పెట్టి3 లక్షల రూపాయల డీజిల్ ఉద్దెర ఖాతా పెట్టి పోసి, సుమారు 8 ఏళ్లు కావస్తున్న, నేటికీ సీఈవో సదయ్య అప్పురూపాయలు జమ చేయించలేకపోయారని, మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి హాజరైె సహకార సంఘ ప్రత్యేక అధికారి అశోక్ కుమార్, ఎదుట సంఘ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ కుమార్ యాదవ్ ప్రశ్నించినట్లు ఖాతాదారులు, రైతులు తెలిపారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఖాతాదారులకు తగిన న్యాయం చేయాలని, గ్రానైట్ యజమాని నుండి డబ్బులు జమ చేయించాలి, లేదా నిబంధనలకు విరుద్ధంగా పెట్రోల్ బంకులో ఉద్దెర ఖాతా పెట్టిన సీఈఓ సదయ్య పై శాఖ పరంగా చర్యలు తీసుకొని ఖాతాదారులకు రైతులకు తల్లి న్యాయం చేయాలని, సర్పంచ్ కుమార్ యాదవ్, కోరారు. లేకుంటే సహకార సంఘం పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ఖాతాదారులను, రైతులను ఏకం చేసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తామని ఖాతాదారులు , రైతులు హెచ్చరించారు.



# పౌల్ట్రీ కంపెనీల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా చికెన్ దుకాణాల బంద్

## - గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ నిరసన



గజ్వేల్, 01 ఏప్రిల్ 2026 (విజన్ ఆంధ్ర) : పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యపూరిత ధోరణిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా, బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గత కొంతకాలంగా పౌల్ట్రీ కంపెనీలు వ్యాపారులకు ఇచ్చే మార్జిన్లను భారీగా తగ్గించి, పొట్ట కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వహణ ఖర్చులు పెరిగి, లాభాలు లేక చికెన్ సెంటర్ల యజమానులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారం చేయడం సాధ్యం కావడం లేదని వారు స్పష్టం చేశారు. పౌల్ట్రీ యాజమాన్యాలు వ్యాపారుల శ్రమను దోచుకుంటూ, అన్యాయమైన నిబంధనలతో ఇబ్బందులకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. తగ్గించిన మార్జిన్లను వెంటనే పునరుద్ధరించి, వ్యాపారులకు న్యాయం చేసే వరకు మా నిరసన కొనసాగుతుందన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు షాపులను మూసి ఉంచటానికి వెనుకాడబోమని సంఘం నాయకులు తేల్చి చెప్పారు. పౌల్ట్రీ కంపెనీల అన్యాయానికి వ్యతిరేకంగా తాము చేస్తున్న ఈ పోరాటంలో ప్రజలు, వినియోగదారులు సహకరించాలని అసోసియేషన్ కోరింది. సామాన్యుడికి తక్కువ ధరకు చికెన్ అందాలన్నా, చిన్న వ్యాపారులు బతకాలన్న ఈ పోరాటం తప్పనిసరని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చికెన్ సెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు ఇమామ్, హుస్సేన్, తిరుపతి, కార్యదర్శులు రాజు, ముస్తఫా, మాజీ అధ్యక్షులు శేఖర్, జహీర్, సభ్యులు బాలకృష్ణ, గౌస్, నాగరాజు, రఫీ, షాదుల్లా, సత్తయ్య, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని వారికి ఆశాకిరణం

## - ఇందిరమ్మ ఇళ్లు: కౌన్సిలర్ చింతల వసంత



బెల్లంపల్లి ఏప్రిల్ 01 విజన్ ఆంధ్ర :పేదలకు సొంత గృహం కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆశాకిరణంగా నిలుస్తోందని కౌన్సిలర్ చింతల వసంత తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి 15వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇల్లు లేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకమని, ఎమ్మెల్యే గడ్డం వినోద్ కృషి అభినందనీయమని అన్నారు. లబ్ధిదారులు ఉసిరి శకుంతల--రమేష్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు, కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నూరి వెంకటేష్, దెబ్బటి రమేష్, కాశీపాక రాజరత్నం, కన్నూరి రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడిలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'



నల్లబెల్లి,ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' (99 రోజుల కార్యాచరణ (ప్రజాపాలన) మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ప్రణాళికలో భాగంగా బుధవారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలోని 1వ అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ మంద సుజాత ఆధ్వర్యంలో వంటల ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా అంగన్ వాడి విద్యార్థుల తల్లులతో పోషకాహార వంటలు తయారు చేసి వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ హేమలత, పంచాయతీ కార్యదర్శి, అంగన్ వాడి టీచర్లు, పిల్లలు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల అయ్యప్ప దీక్ష ప్రచార సమితి నూతన కమిటీ ఎన్నిక



గరిడేపల్లి, ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర : అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి గరిడేపల్లి మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఘనంగా ప్రకటించారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథుల సమక్షంలో ఎన్నిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిన్నపల్లి శీను గురుస్వామి, దేవాలయ చైర్మన్ వీరమల్ల రమేష్ గురుస్వామి, మండల అధ్యక్షులు తాళ్ల నరేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. సమితి ఆశయాల సాధనకు, అయ్యప్ప ధర్మ ప్రచారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులు వీరే.. గౌరవ అధ్యక్షులు: ఎడవెల్లి వెంకటరెడ్డి, ఎస్. పంతులు, రాజలింగం, సత్యనారాయణ, కర్నే లక్ష్మీనారాయణ, ముత్తినేని సోమయ్య, బచ్చు వెంకటేశ్వర్లు. అధ్యక్షులు: తాళ్ల నరేష్ గురుస్వామి. ఉపాధ్యక్షులు: త్రిపురం లక్ష్మారెడ్డి, వీరం రెడ్డి శంబిరెడ్డి, అంజయ్య బాల్తూరి, పరిక వెంకన్న, నరేందర్ గురుస్వామి. ప్రధాన కార్యదర్శులు: కానుగు మల్లయ్య, చినగాని మహేష్. కార్యదర్శులు: బండ వెంకటరెడ్డి, బానోత్ రామకృష్ణ, తుమ్మలపల్లి రామంజి. కోశాధికారి: మన్నెం మట్టా రెడ్డి. కార్యవర్గ సభ్యులు: అనంత శేఖర్, లక్కమల్ల ఉపేందర్, బత్తిని సైదులు, చిలక కాశయ్యతో పాటు మరో ఏడుగురు సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ప్రచారానికి పునరంకితం ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బండ నర్సిరెడ్డి, కర్నే రామ నర్సిరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు. "సమితి ఆశయాలకు అనుగుణంగా మండలంలో అయ్యప్ప దీక్షా విశిష్టతను చాటిచెబుతూ, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం" అని నూతన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొత్త అడ్మిషన్ల కై అధ్యాపకుల ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-20 27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంపొందించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం విస్తృత స్థాయిలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి మాట్లాడుతూ, దోస్తు ద్వారా అడ్మిషన్ పొందడానికి గంభీరావుపేట పరిసర ప్రాంత గ్రామాలలోని విద్యార్థులను మరియు తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిల్లలను చేర్పించాలని అధ్యాపకుల కు సూచించారు. 2026 -27 విద్యా సంవత్సరానికి బీఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి ఎస్ సి బి జెడ్ సి ప్రథమ సంవత్సర కోర్సుల్లో చేరాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే చదువు మానేసిన ( డ్రాప్ అవుట్ ) విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో చేరిన విద్యార్థులకు అదనపు ఫీజులు లేవని, కంప్యూటర్ ల్యాబ్,



లైబ్రరీ సౌకర్యాలు, ఉపకార వేతనాలు, సైన్స్ ల్యాబ్, అనేక సౌకర్యాలతో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మీకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. నెట్, సెట్, పిహెచ్డి వంటి ఉన్నత అర్హతలు కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన అందిస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.ప్రభాకర్, తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బామిని లో నూతన రేషన్ షాపును ప్రారంభించిన ఎఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్

తానూర్, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): మండలంలోని బామిని గ్రామంలో నూతన రేషన్ షాపును బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల సౌకర్యార్థం గ్రామంలోనే రేషన్ షాపు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడు సన్నబియ్యం తినాలనే సంకల్పంతో రేషన్ ద్వారా నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేస్తోందని తెలిపారు, ఏప్రిల్ నుండి జూన్ వరకు కోటా బియ్యాన్ని ఇప్పటికే కేటాయించామని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న, సర్పంచ్ గణేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్కొండ భూ కబ్జాల పై బి. జె. పి ఫిర్యాదు

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి.) ఏప్రిల్ 01:- నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో గుట్ట మీద అంజన్న గుడి ముందర అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని బాల్కొండ బీజేపీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఈఓ గార్లకు వినతి పత్రం ఇచ్చారు. బాల్కొండ లోని గుట్టమీద హనుమాన్ గుడి ముందు ఉన్న స్థలం లో ఒకవర్గం వారు అక్రమ నిర్మాణం చేపట్టినారు.ఎటువంటి అధికారిక పర్మిషన్లు లేకుండానే వారి ఇష్టారాజ్యం గా పనులు ప్రారంభించారు. ఆ స్థలం యొక్క డాక్యూ మెంట్స్ క్షుణ్ణంగా పరి శీలించి తగు చర్య తీసికోగలరు. పర్మిషన్ లేకుండా అట్టి స్థలం లో ఎటువంటి నిర్మాణం చేపట్ట కుండా అడ్డుకోగలరని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు సెక్రటరీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమం లో బీజేపీ మం, ఉపా ధ్యక్షులు కాలరవి, బూసం సత్యనారాయణ, ఐటీ సెల్ మం కన్వినర్ కొత్తింటి రాకేష్, బీ.జే.వై. ఎం. మండల ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రవీందర్, మం నాయకులు సుంకం శ్రీనివాస్, ఉట్నూర్ రాంకిషన్, తోపారం అశోక్, లింగం, తోట నాగేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఇది ఇలా ఉండగా బాల్కొండ భూకబ్జాలకు పెట్టింది పేరు ఎక్కడో ఉన్న పట్టా భూమికి ప్రభుత్వ ఒ ఖిల్లా ఖిల్లా కందకం భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారం అంతా గతంలో పనీ చేసిన ఏం. ఆర్. ఓ లైన నర్సింలు, చారి,



హయాంలో బొకస్ పట్టాలు జారిచేసినట్లు గతంలో అనేక పత్రికల్లో వార్తలు వచ్చిన రెవెన్యూ ఉన్నత అధికారులు ఏ చెర్యలు లేక పోవడం ప్రజలు అచ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ భూములపై హైడ్రా అధిపతి రంగనాథ్ దృష్టికి కూడా వెళ్ళింది.

యన్. టీ. ఆర్. నగర్ లో కూడా నఖిలి పట్టాలె

బాల్కొండ లోని యన్. టీ. ఆర్. నగర్ లో ప్రభుత్వం 280 ప్లాట్స్ పట్టాలు జారీ చేయగా బాల్కొండ లోని కొందరు ఒకే వర్గనీకి చెందిన భూ కబ్జాదారులు ప్రభుత్వ భూముల్ని కబ్జాలు చేసి ఒక్కో ప్లాట్స్ కు 75 వెలనుండి 1 లక్షా పైగా అమ్ముకున్నారు.ఈ వ్యవ హారంలో గత సర్వేయిర్ రాజు హయాంలో భూ కబ్జా దారులు చేతులు కలుపగ నేడు ప్రభుత్వ భూముల్లో 423 ప్లాట్స్ గ చేరి పోయాయి.

మాజీ కార్యదర్శి లీలలు ఇంతింతా కాదయ

బాల్కొండ లో గ్రామ పంచాయతీ మాజీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి పై సోమవారం రోజున నిజామా బాదు జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ప్రజా వాణిలో బాల్కొండ కు చెందిన బుస సాయికృష్ణ ఫిర్యాదు చేసారు. వివరాల్లోకి వెలితే 1329 సర్వే నంబర్లో రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ లేకున్నా ఓపెన్ ప్లాట్‌కు ఎలాంటి లింక్ డకుమెంట్స్ లేకుండానే మాజీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి గ్రామ పంచాయతీ నుండి ఇంటి నుంబర్ సృష్టించి ఓనర్ షిప్ సర్టిఫికేట్ జారీ చేసారు. దీనికి టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి పర్మిషన్ తీసుకోకుండానే వాణిజ్య షేటర్ నిర్మానాలకు పర్మిషన్ ఇచ్చారు.ఇది ఒక టైతే నకాష్ గల్లీలో నకాష్ కులానికి చెందిన ఉమ్మడి విడి భూమి ఉండగా దానికి ఆనుకొనే శ్రీ నిమిషంబ దేవి ఆలయానికి చెందిన 1.1/2 గజాల రోడ్డు స్థలం ఉండగా సంబంధిత యజమానులని కానీ నకాష్ కులానికి చెందిన పెద్దలతో పాటు శ్రీ నిమిషంబ దేవి ఆలయానికి చెందిన వారితో విచారించా కుండా మాజీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి బి. రవికిరణ్ అనే వ్యక్తి పేరునా ఓనర్ షిప్ సర్టిఫికేట్ జారీ చేయగ నకాష్ గల్లీ లోని వ్యక్తుల్ని కాకుండానే ఆర్మూర్ ప్రాంత వాసుల్ని సాక్షులుగా చేసుకున్న బి. రవికిరణ్ ఏకంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది.ఈ వివాదం పై కూడా ఆర్మూర్ డివిజనల్ పంచాయతీ అధికారి స్వయంగా విచారణ చేసారు. ఈ విషయంలో కూడా గతంలో ఫిర్యాదులు కూడా ఉన్నాయి.ఇలా బాల్కొండ లో అనేకంగా అక్రమంగా ఓనర్ షిప్ సర్టిఫికేట్ జారీ చేసిన ఘనత మాజీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి
దని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 30వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్--1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఇట్టి విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్

గంభీరావుపేట ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండలం కేంద్రం తో పాటు పరిసర గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులను బుధవారం రోజున లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, లతో కలిసి 79 మంది లబ్ధిదారులకు చెక్కులు 3 కోట్ల 16 లక్షల రూపాయల చెక్కులను గంభీరావుపేట మండల కేంద్రంలో గల షాది ఖానా లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, వార్డు సభ్యులు నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోట లింగం, ఎడబోయిన ప్రభాకర్, బంగ్లా రాజు గౌడ్, సోషల్ మీడియా వారియర్ గౌరీ శంకర్, లక్కం నాంపల్లి, మాదుగుల మల్లయ్య, గుడికాడి కుమార్, దేశెట్టి రాజశేఖర్, నిశాంత్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాపాడాలి

## - లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

## బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు షేక్ బాబుమియా



మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర : కార్మికుల హక్కులను కాపాడాలని బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు షేక్ బాబుమియా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ బీఆర్ టీయూ జిల్లాశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులను ప్రదర్శించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాబుమియా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని ఆరోపించారు. కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నదని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్టీయూ నాయకులు రాజు, నాగేష్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో డబుల్ బెడ్ రూమ్ సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## - కుత్బుల్లాపూర్ ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించినందుకు సొసైటీ సభ్యుల కృతజ్ఞతలు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1: (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా బలంగా ప్రస్తావిస్తూ "ప్రజల గొంతుక"గా నిలుస్తున్న బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని స్థానికులు అభినందించారు. బహదూర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ 2026-27 సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ప్రశ్నోత్తరాల్లో తమ సమస్యలను ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలు, నిర్వహణ సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చ జరగేలా చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం తన ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, సొసైటీ సభ్యులు దేవ కుమార్, ముస్తఫా, జహంగీర్ భాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అసెంబ్లీలో గళమెత్తుతున్న ప్రజాప్రతినిధుల పట్ల స్థానికుల విశ్వాసం మరింత బలపడుతోంది.

# యాదవ్ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## -- కరపత్రాల పంపిణీలో మేకల మల్లిబాబు యాదవ్



సింగరేణి,ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న యాదవులకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామని,మన హక్కులు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లీ బాబు యాదవ్ అన్నారు.అఖిల భారత యాదవ మహాసభ,జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ఐదో తారీకున రామకృష్ణ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో జరగబోయే యాదవ్ కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్నీ దిగ్విజయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని అన్నారు.ఈసన్మాన కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగరేణి మండల కేంద్రంలోని బస్టాండ్ కేంద్రంలో కరపత్రమును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఘన చరిత్ర కలిగిన యాదవ కులం రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా వెనుకబడి పోతున్నామని అన్నారు.రాజకీయంగా తెలంగాణలో దాదాపు 18 శాతం ఉన్న యాదవులకు,బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న తమకు తెలంగాణలో రాజకీయ పదవుల విషయంలో శూన్యంగా ఉన్నామన్నారు. మన హక్కులు సాధించుకోవాలంటే పార్టీలకతీతంగా మన పిల్లల భవిష్యత్తు కొరకు అభివృద్ధి కొరకు ఏకతాటిపై ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని గుర్తు చేశారు.జిల్లాలోని యాదవ సంఘం నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచ్లు,కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు, డైరెక్టర్లు,ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, విద్యార్థలు, సామాజిక కార్యకర్తలు తప్పనిసరిగా భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య,మారబోయిన రాము,దేగల ఉపేందర్, ఇమ్మడి తిరుపతి రావు,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్, బచ్చలకూరి నరేష్, జంగ నరేష్,చెవుల లక్ష్మీనారాయణ,ఇమ్మడి సీత, దేగల సైదులు,రాబోతు నరసింహ,గోసి రమేష్, పాలిక వీరస్వామి,ఎనిక రవి,గడ్డం వెంకటేశ్వర్లు,బోళ్ల రమేష్,కడారి వెంకట్,మేకల కుమార్,గడ్డమీది శ్రీను,తోకల సాయి,మేకల హరీష్,జంగ మధు,ఏర్నాగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ డివిజన్ వీరన్నపేటలో సమస్యలు పరిష్కారం చేస్తాం



## -- డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి

మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ వీరన్నపేటతో పాటు వివిధ కాలనీలలో బుధవారం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పర్యటించారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జాంగ్రె సంఘం శ్మశాన వాటికలో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపిన సంఘం సభ్యులు తెల్పడంతో స్పందించిన డిప్యూటీ మేయర్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్వ సత్యం, శ్రవణ్ కుమార్, మైత్రి యాదయ్య, మద్దూరి రాఘవేందర్, లీడర్ రఘు, జాంగ్రె సంఘం అధ్యక్షుడు బాలరాజ్, మహిళ అధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మీ, క్రాంతి, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

బైంసా, ఏప్రిల్ 1:విజన్ ఆంధ్ర : బైంసా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నారాయణ పాఠశాలలో కిడ్స్ విద్యార్థుల పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదిలాబాద్ జోనల్ ఏజీఎం ప్రసాద్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు క్యాప్ అండ్ గౌన్ ధరింపజేసి పట్టభద్రుల సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు ఆనందోత్సాహాలతో ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభు, జోనల్ కోఆర్డినేటర్ కళ్యాణి, కోఆర్డినేటర్లు వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ప్రవళిక, హరిత, ఏవో గజ్జరం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ వేడుక విద్యార్థుల్లో విజయ భావనను పెంపొందించడమే కాకుండా, పాఠశాల విద్య నుంచి క్రమబద్ధమైన విద్యా విధానంలోకి అడుగుపెట్టే ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.



## నేటి నుండి హుస్నాబాద్ పురపాలక సంఘ పరిధిలో వార్డు సభలు

### - పురపాలక సంఘ కమిషనర్ టీ. మల్లిఖార్జున్ గౌడ్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 1: సిద్దిపేట హుస్నాబాద్ పట్టణంలోని పురపాలక సంఘం పరిధిలోని 20 వార్డులలో గురువారం నుండి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటి వంటి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం నుండి ప్రతి వార్డులో వార్డు సభలో నిర్వహించబడునని పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్ తెలిపారు. ఈ వార్డు సభలో ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం గురించి, వార్డులలో ఉన్నటువంటి సమస్యలు వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకొనుట, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ వార్డు సభలకు సంబంధిత కౌన్సిలర్ అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ చే నియమించబడిన నోడల్ అధికారి, సంబంధిత వార్డు అధికారి,మెప్మా రిసోర్ట్స్ పర్సన్, అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్తలు ఇతర విభాగాల అధికారులు పాల్గొంటారని పట్టణ ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## 3వ వార్డులో రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించిన కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్

బెల్లంపల్లి, ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 3వ వార్డులో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చేయడం తమ ముఖ్య బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా పేదలు, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు ఈ రేషన్ బియ్యం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని చెప్పారు.

అదేవిధంగా, రేషన్ బియ్యం ఎటువంటి అక్రమాలకు గురికాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత డీలర్‌కు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పారదర్శకంగా పంపిణీ జరిగేలా అధికారుల సహకారంతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించడం వల్ల తమ కుటుంబాలకు పెద్ద ఊరట కలిగిందని అన్నారు. ధరలు పెరిగిన ఈ సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, రేషన్ డీలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సలేశ్వరం జాతరకు వెళ్లే వాహనాలకు టోల్ రుసుము తీసుకోవద్దు

నారాయణపేట ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ అమరనాథ్ యాత్ర గా ప్రసిద్ధి చెందిన సలేశ్వరం లింగమయ్య దర్శనానికి వెళ్లే భక్తుల వాహనాలకు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అధికారులు టోల్ రుసుము వసూలు చేయడం చాలా అన్యాయం అని సామజిక కార్యకర్త హెచ్. నర్సింహా బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దేశంలో హిందువులు వారివారి దేవుళ్లకు,దేవతలకు పూజలు చేసి మొక్కులు చెల్లుచుకుందామంటే టోల్ రుసుము, వివిధ పూజల రుసుములు చెల్లించలేక సామాన్య భక్తులు దేవుళ్ళకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు దేవాలయాల, దర్శనీయ స్థలాల పరిరక్షణ , అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాహించాలని కోరారు. దేవాలయాల దగ్గర, దర్శనీయ స్థలాల దగ్గర హుండీ డబ్బులు, వివిధ రకాలుగా వసూలు చేసిన డబ్బులు దేవాలయాల అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకోని రావాలని డిమాండ్ చేశారు. దేవుని భక్తుల డబ్బులు దేవుళ్ళకు, దేవతలకు మాత్రమే ఖర్చు చేయాలనీ తెలిపారు. దేవాలయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వాలు వేరే పనులకు ఖర్చు చేయడం అన్యాయం అని అన్నారు. వేరే మతాల వాళ్ళ ధార్మిక స్థలాలలో వచ్చిన ఆదాయం వాటికీ మత్రమే ఖర్చు పెట్టినప్పుడు, హిందూ దేవాలయాల ఆదాయం వేరే పనులకు ఎందుకు ఉపయోగిస్తున్నరో చెప్పాలని కోరారు. టోల్ రుసుము పేరుతో, వివిధ పూజ పేర్లతో వసూలు చేసే రుసుములు రద్దు చేసినప్పుడే సామాన్య భక్తులు దేవుణ్ణి, దేవతలను దర్శించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. సలేశ్వరం అటవీ శాఖ అధికారులు 2 వీలర్ కు 100,ఆటోలకు 300,కార్లు, జీపులకు 500,బస్సు, లారీలు, డీసీఎం లకు 1000రూపాయలు వసూలు చేయడం తగదు అని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించి ఈ రుసుములు వసూలు చేయడం ఆపించాలని కోరారు.

## అప్పులు, పాత కేసుల ఒత్తిడి...

### - వేప చెట్టుకు ఉరివేసుకున్న రైతు

మర్పల్లి , ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం దామస్తాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు పట్లోల పాపిరెడ్డి (58) ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పాపిరెడ్డి తన భార్య పద్మమ్మతో కలిసి వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉండగా, ఇద్దరికీ వివాహాలు జరిగాయి. అయితే సుమారు 11 నెలల క్రితం వారి కుమారుడు రాఘవరెడ్డి మృతి చెందడం కుటుంబానికి తీవ్ర దెబ్బ తగిలింది. అప్పటి నుంచి పాపిరెడ్డి తీవ్ర మనోవేదనలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవల కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో పాటు పాత కేసుల ఒత్తిడి కూడా ఎక్కువైంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి భార్యతో జరిగిన వాగ్వాదం తర్వాత పాపిరెడ్డి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బుధవారం ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో గ్రామానికి సమీపంలో ఉన్న పట్లోల పుణ్యమ్మ పొలం వద్ద వేప చెట్టుకు ఉరివేసుకుని అతను ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనను అదే గ్రామానికి చెందిన సుంకి నర్సయ్య గమనించి గ్రామస్థులకు సమాచారం అందించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతుడి భార్య పద్మమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో, తన భర్త ఆర్థిక ఇబ్బందులు, పాత కేసుల వల్ల కలిగిన మనస్తాపంతోనే ఈ దారుణ నిర్ణయం తీసుకున్నాడని, ఇతర ఎటువంటి అనుమానం లేదని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అబ్దుల్ రావుఫ్ పేర్కొన్నారు.



## డివిజన్ సమస్యలపై బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసిన నాయకులు

### - కాలనీ అభివృద్ధి అంశాలపై వినతులు

### - ఆహ్వాన పత్రికల అందజేత

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యల పరిష్కారం కోసం స్థానిక నాయకులు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, అభివృద్ధి అవసరాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా రాబోయే కార్యక్రమాల సందర్భంగా ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల



సోమేశ్ యాదవ్ గారు, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ గారు, కిషోర్ చారి గారు, దిలీప్ గౌడ్ గారు, భాస్కర్ రెడ్డి గారు, సుధాకర్ రెడ్డి గారు, జగదీష్ గౌడ్ గారు, సతీష్ గారు, విజయ్ గారు, జానయ్య గారు తదితరులు పాల్గొన్నారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులను కలిసిన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆశలను నింపింది.

## గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదు

మర్పల్లి,ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర):వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని గుండ్ల మర్పల్లి గ్రామంలో మజీదు ప్రహరీ గోడ నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎస్‌డిఎఫ్ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేశారు. గ్రామ ప్రజల చాలా కాలంగా ఉన్న ఈ సమస్యకు తక్షణ పరిష్కారం చూపుతూ స్పీకర్ స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ జాయింట్ కన్వీనర్ యం. ఈశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో స్పీకర్‌ను కలిసి గ్రామంలో మజీదు ప్రహరీ గోడ లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా భద్రతా పరమైన సమస్యలు, ప్రహరీ గోడ లేకపోవడం వల్ల మజీదు ప్రాంగణం రక్షణలో లోపాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని శ్రద్ధగా విన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెంటనే స్పందించి, ఎలాంటి ఆలస్యం లేకుండా ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ సాంక్షన్ లెటర్ జారీ జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన నిబద్ధతను మరోసారి చాటుతూ, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదన్నారు.. ప్రతి గ్రామానికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తాను అని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. మజీదు ప్రహరీ గోడకు నిధులు మంజూరు కావడంతో గుండ్ల మర్పల్లి గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు, యువకులు స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్ల బీరప్ప, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి సలీం, కాంగ్రెస్ నాయకులు గొల్ల రాజప్ప,కుమ్మరి మహేష్, కాంగ్రెస్ నాయకులు జంగం ఆంజనేయులు, పాల్గొని స్పీకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ పై ఆందోళన వద్దు....

## సబ్ కలెక్టర్ వికాస్...

బోధన్, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ పరిధిలోని ఓటర్లు ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మరియు ఫారం 6, 7, 8 మధ్య ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేయబడుతోందని, ఈ విషయమై పౌరులు ఆందోళన చెందవద్దని, తప్పుదారి పట్టించే సమాచారాన్ని నమ్మవద్దని సబ్ కలెక్టర్ వికాస్ మహతో బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకేసారి ఫారం 6,7, 8లను పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేయకుండా ఉండాలని,ఓటరు కార్డులకు సంబంధించిన క్లెయిమ్స్, అభ్యంతరాల సమర్పణ ప్రక్రియ సంవత్సరమంతా నిరంతరంగా కొనసాగుతుందని, కాబట్టి ఎలాంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇటీవల ఒక సమావేశం నిర్వహించబడిందని, ఆ సమావేశంలో ఎస్ఐఆర్ యొక్క భావనను సంక్షిప్తంగా వివరించడమే కాకుండా, ఈ ప్రక్రియలో ఉండే దశలపై సమగ్ర అవగాహన ఇవ్వబడిందన్నారు. తమ ప్రాంతాలలో ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ సజావుగా, సమర్థవంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. ఇది విస్తృతమైన ముఖ్యమైన కార్యక్రమం కావున, బూత్ లెవల్ ఆఫీసర్లు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి వారికి మద్దతు పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో, విస్తృత సవరణ ప్రక్రియలో బిఎల్ఓ లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పరిపాలన రాజకీయ ప్రతినిధులు సహకరించాలని సూచించారు. సాధారణ ప్రజలు మరోసారి ప్రశాంతంగా ఉండాలని అధికారిక వనరుల ద్వారా మాత్రమే సమాచారం తెలుసుకోవాలని, అవసరమైనప్పుడు ఎన్నికల అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## జాతీయ రహదారి -44పై రాకా పోకలపై ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలి

### - జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర

జాతీయ రహదారి -44పై వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులకు జిల్లా ఎస్పీ డి జానకి సూచించారు.బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం రాజాపూర్ టౌన్ సెంటర్ సమీపంలో జాతీయ రహదారి--44పై కొత్తగా నిర్మించబడనున్న ఫ్లైఓవర్ పనులకు సంబంధించి రోడ్డు డైవర్షన్‌ల ఏర్పాటుపై జిల్లా ఎస్పీ డి.జానకి పరిశీలించారు .ఈ సందర్భంగా రోడ్డు కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా రహదారిపై వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో డైవర్షన్‌లను ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. డైవర్షన్ ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, సిగ్నల్ లైట్లు, బ్యారికేడ్లు మరియు ఇతర సూచికలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

ప్రయాణికులు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా డైవర్షన్ మార్గాలను సురక్షితంగా, సౌకర్యవంతంగా రూపొందించాలని, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంస్థకు ఎస్పీ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్ మరియు కాంట్రాక్టర్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాలలో అద్భుతంగా 'కోడింగ్ & రోబోటిక్స్' ఎక్స్‌పో



### - ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించిన తానూర్ ఎస్సై షేక్ జుబేర్

తానూర్, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, వినూత్న ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని తానూర్ ఎస్సై షేక్ జుబేర్ ఆకాంక్షించారు, బుధవారం తానూర్ మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యా నికేతన్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన 'కోడింగ్, రోబోటిక్స్ ఎక్స్‌పో' చూపరులను విశేషంగా ఆకట్టుకుంది,ఈ ప్రదర్శనను ఎస్సై షేక్ జుబేర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ రకాల రోబోటిక్ నమూనాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు, వాటి పనితీరు గురించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సమాధానాలు చెప్పడం అందరినీ మెప్పించింది,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కోడింగ్, రోబోటిక్స్ వంటి అధునాతన అంశాలపై పట్టు సాధించడం అభినందనీయమని కొనియాడారు, ఇలాంటి ప్రదర్శనలు వారిలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు, విద్యార్థుల మేధస్సుకు నిదర్శనంగా నిలిచిన ఈ ఎక్స్‌పో పాఠశాల చరిత్రలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది,ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అరవింద్ రెడ్డి, ప్రిన్సిపాల్ కిరణ్మయి, డైరెక్టర్ అవినాష్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ వరకు సాగునీరు ఇవ్వాలి

### మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర ) తుంగతుర్తి మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ మండల ప్రతినిధులు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుంచి ఈ నెల 3వ తేదీతో నీటి విడుదల చివరి విడత ముగుస్తుందని సాగునీటి అధికారులు ప్రకటించడంతో మండలంలోని సుమారు రెండు వేల ఎకరాల వరి పంట ఎండిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ఆలస్యంగా నీరు విడుదల చేయడం వల్ల రైతులు ఆలస్యంగా నాట్లు వేశారని, ప్రస్తుతం పంటలు కీలక దశలో ఉన్నందున వాటిని కాపాడేందుకు ఏప్రిల్ నెలాఖరు వరకు నిరంతరంగా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించకపోతే ప్రజా సమావేశాల్లో రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికిసాయిలు, గోపగాని రమేష్, తడకమళ్ళ రవికుమార్, సోమనర్సయ్య, వెంకటయ్య, వెంకటేష్, సాయికిరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఒకేసారి రేషన్ షాప్ లలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 1: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గల ఎనిమిది రేషన్ షాప్ లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడు నెలల రేషన్ బియ్యం కార్యక్రమాన్ని గురువారం రోజున మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ ఆధ్వర్యంలో రేషన్ షాప్ లలో వేర్వేరుగా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది కలగకుండా మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని రేషన్ కార్డుదారులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొల్లి శ్రీనివాస్, పూదరి వరప్రసాద్,,కొండ రజిత, సావుల మంజుల, బోలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య,డీలర్లు,లక్ష్మి, పద్మ,కాంగ్రెస్ నాయకులు పశ్చిమట్ల రాధ రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యకు సర్వే ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్

కేశంపేట ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో భూ సమస్య ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న గ్రామ ప్రజల కోరిక భూ సర్వే చేయడానికి బుధవారం కేశంపేట మండల రెవెన్యూ అధికారులు చింతకుంటపల్లి గ్రామానికి తరలివచ్చి సర్పంచ్ ఆధ్వర్యంలో భూ సర్వే ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోచామోని రమేష్ యాదవ్ సర్వేయర్ సాయి. గ్రామ నాయకులు శ్రీకాంత్. సుజీవన్ రెడ్డి. వెంకటయ్య. యాదయ్య. సత్తయ్య.శివ. శ్రీనివాస్. నరసింహ మహేందర్ వినోద్రా.జేందర్. కృష్ణయ్య. కుమార్. తదితరులు పాల్గొన్నారు.



## కనపడుటలేదు

### మిస్సింగ్ కేస్ నమోదు చేసిన ఎస్ఐ బి హనుమ నాయక్



రెండు రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలువలోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళగా చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం చిల్కూర్ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ముద్ర నవీన్ తండ్రి రామలింగేశ్వర రావు, వయస్సు: 19 సంవత్సరాలు కులము, పద్మశాలి అను అతను ఇంటర్ ద్వితీయ సంవత్సరం హైద్రాబాద్ లో పూర్తి చేసుకొని తేదీ 26.03.2026 రోజు తన స్వంత ఇంటికి నారాయణపురం గ్రామం వచ్చినాడు. మరల తేదీ 30.03.2026 రోజు సాయంత్రం తన సెల్ ఫోను ను ఇంట్లో నే పెట్టి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి తిరిగి ఇంటికి రాలేదని అతని తల్లి ముద్ర ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై హనుమాన్ నాయక్ తెలిపారు. అతను ప్యాంటు షర్టు ధరించి ఉన్నాడని అతని ఆచూకీ తెలిస్తే 8712686044 నెంబర్‌కి ఫోన్ చేసి తెల్పగలరని అన్నారు.

# గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ఎన్నో ఏండ్ల కళ నెరవేరిన వేళా

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని మైసమ్మ వాగు తండా ప్రజలు ప్రతి నెల రేషన్ బియ్యం తెచ్చుకోవాలంటే ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రామవరం లేదా గండిపల్లికి వెళ్లి తెచ్చుకోవాలి. అంత దూరం మహిళలు నడుచుకుంటూ వెళ్లి తెచ్చుకోలేరని అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఆ కళ నేటికి నెరవేరింది. ఈ సందర్భంగా గురువారం రోజున మైసమ్మ వాగు తండా గ్రామంలో సర్పంచ్ భూక్య కృష్ణ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి ఇచ్చే రేషన్ బియ్యం తండాలో పంపిణీ జరగడంతో గ్రామ ప్రజలు ఎన్నో ఏండ్ల కల నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ నాయక్ ప్రజలు మాట్లాడుతూ మా గ్రామంలోని రేషన్ బియ్యం ఇవ్వాలి అనేది మా గ్రామ ప్రజల దశాబ్దాల కోరిక నెరవేరిందని మా గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరచారు. రేషన్ ప్రజా పంపిణీ మొదలు అయినప్పుడు మొదటిసారిగా మా గ్రామం నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామవరం గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకునే వారట అని, దాని తర్వాత కొంతకాలానికి మా గ్రామం నుండి దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న గండిపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకునేవారన్నారు. ఇప్పుడు మా గ్రామం నుండి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కుందనవానిపల్లి గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకుంటున్నామని అయితే ఒంటరి మహిళలు వికలాంగులు వృద్ధులు వితంతు మహిళలు మరియు సొంత వాహనాలు లేని వారు ఇంత దూరం వెళ్లి ఈ రేషన్ బియ్యం తీసుకురావడం చాలా ఇబ్బంది అవుతుందని సర్పంచ్ గా గెలిచిన తర్వాత నా దృష్టికి తీసుకువచ్చారని, మా గ్రామ ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ కి మరియు ఆర్డీవో, మండల తహసీల్దార్ కి దృష్టికి తీసుకెళ్లడంతో అధికారులు వెంటనే స్పందించి నూతనంగా ఏర్పడ్డ మా గ్రామాల దగ్గరికి వచ్చి రేషన్ బియ్యం ఇవ్వాలని కొత్త రేషన్ షాపులు మంజూరయ్యే వరకు మా సమస్యకు స్పందించి అనుమతి కాపీని కూడా ఇవ్వడం జరిగినదన్నారు. అందులో భాగంగానే మా గ్రామానికి వచ్చి రేషన్ బియ్యం ఇవ్వడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇందుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు కేశవచారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జర్నలిస్టు సంక్షేమ సంఘం నాయకులు



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర :అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు కేశవ్ కుటుంబానికి బుధవారం జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందించారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఏర్పడిన "పాలమూర్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం" తరపున, జర్నలిస్ట్ కేశవచారి మరణం పట్ల సంతాపం తెలిపారు, కేశవ్ స్వగ్రామం ఎలిగండ్లలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ హాజరై, అమరుడైన కేశవచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, మృతుడి కుటుంబానికి సంఘం తరపున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికుల గళం



**- షాపూర్ నగర్‌లో భారీ నిరసన ర్యాలీ**

**ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో నల్లజెండాలతో ప్రదర్శన్న పాత కార్మిక చట్టాల అమలు కోరుతూ నేతల డిమాండ్**

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం తాజాగా అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం షాపూర్ నగర్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. షాపూర్ నగర్ మార్కెట్ నుంచి బస్టాండ్ వరకు నల్లజెండాలతో కార్మికులు ప్రదర్శన చేపట్టి తమ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. వక్తలు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం గతంలో ఎన్నో పోరాటాలు జరిగి 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తుచేశారు. బ్రిటిష్ పాలన కాలంలో 14 నుంచి 16 గంటల వరకు పని చేయించుకునే పరిస్థితులను కార్మిక సంఘాల పోరాటాలతో అధిగమించగలిగామని తెలిపారు. ఉద్యోగ భద్రత, నష్టపరిహారం, జీతభత్యాలపై చట్టాలు కూడా కార్మికుల దీర్ఘకాల పోరాట ఫలితమని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు వ్యతిరేకమని విమర్శించారు. ఈ కోడ్ల ద్వారా పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచే అవకాశం ఉందని, ఉద్యోగ భద్రత తగ్గిపోతుందని, జీతభత్యాలపై చర్చించే హక్కులు కూడా క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి, ఈ కొత్త కోడ్లను తక్షణమే నిలిపివేసి, పాత 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, ఉద్యోగస్తులు ఈ విధానాలపై అప్రమత్తంగా ఉండాలని, రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీకి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి నాయకత్వం వహించారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, హమాలి యూనియన్ నాయకులు నరసింహారెడ్డి, దేవానందం, బక్కరి మల్లేష్, మహేందర్, కనకయ్య, మహేష్, రమేష్, గౌరీ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది కార్మికులు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.

## హెచ్ సీఏ టోర్నీలో సాయిరాం ప్రతిభ

**- క్రీడాకారుడికి ఘనంగా సన్మానం**



మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న పి.సాయిరాం క్రికెట్ లో విశేష ప్రతిభ కనబరుస్తున్నాడు. హెచ్ సీఏ అండర్-14 జట్టుకు ఎంపికై చెన్నైలో ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన అండర్ -14 క్రికెట్ టోర్నీలో పాల్గొని సత్తాచాటాడు. ఈ టోర్నీలో ముంబాయి జట్టుపై 88 పరుగులు, తమిళనాడు జట్టుపై 56 పరుగులు, ఆంధ్రప్రదేశ్ జట్టుపై 22 పరుగులు చేసి అందరి మన్ననలు పొందాడు. అదే విధంగా బౌలింగ్ లో ఐదు వికెట్లు తీశాడు. సాయిరాంను బుధవారం లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ అరుంధతిరాయ్, ప్రధానాచార్యులు వేణుగోపాల్ అభినందించారు. శాలువాలతో సత్కరించి భవిష్యత్తులో అండర్-16 జట్టుతోపాటు భారతజట్టులో స్థానం సంపాదించి క్రికెట్ లో ఉన్నతశిఖరాలకు ఆదిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీలు వినోద్, వెంకట్, నాసర్, చరణ్ తోపాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సిపిఐ పార్టీ కృషి

*– గడిచిన 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ*

*– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్*

కొల్లాపూర్ ఏప్రిల్ 1 : (విజన్ ఆంధ్ర) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు . కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 10 ,11 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గడిచిన 100 సంవత్సరాలలో ఓట్లు సీట్లు ముఖ్యమని కాకుండా కేవలం పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడిన పార్టీ పోరాడుతున్న పార్టీ ఒక్క సిపిఐ మాత్రమే



అని ఆయన వివరించారు. నిత్యం ప్రజల మధ్య విభజన రేఖలు గీసి కులం మతం ప్రాంతం పేద ధనిక పదవిలో ఉన్నవాడు లేనివాడు అని మనుషుల మధ్య అంతరాలను సృష్టించే పార్టీల మాయమాటల్లో ప్రజానీకం పడొద్దని ఆయన ప్రజానీకానికి పిలుపునిచ్చారు. గ్రామాల్లో పట్టణాల్లో బస్తీల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలు స్వార్థం రాజకీయ నాయకుల మాయమాటల్లో పడొద్దని ప్రజలు ఎప్పటికప్పుడు తమ సమస్యల పట్ల ప్రభుత్వాలను పాలకులను అధికారులను ప్రశ్నించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అధికారాన్ని ప్రశ్నించే హక్కు రాజ్యాంగం రచించిన అంబేద్కర్ మనకు కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఇంటింటికి సిపిఐ గడపగడపకు సిపిఐ కార్యక్రమం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ఏప్రిల్ పదో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ రాజకీయాలకతీతంగా భాగస్వాములు కావాలని ఫయాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు, కోడేరు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్ కుమార్ పెంట్లవెల్లి మండల సహాయ కార్యదర్శి నిరంజన్ నాయుడు కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సిపిఐ మండల నాయకులు చందు జె శంకర్ చేపల శేఖర్ ఇటికల కురుమయ్య యాదవ్ రాము జి వెంకటస్వామి కురుమయ్య రాముడు నడిగడ్డ సుధాకర్ శాంతమ్మ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

## - పూజారుల బాధ్యతల స్వీకరించిన మేటిదారులు



బుధవారం వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధి కోసం స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గుడి తరపున నిర్వహించే ప్రతి కార్యక్రమంలో పట్టణ ప్రజలను భాగస్వాములు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తులకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి కొనసాగుతుందని వెల్లడించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి దేవస్థానానికి మరింత ప్రాధాన్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పూజారులు సేవాభావంతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు, మేటిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాలుగో వార్డులో పదేళ్ల నీటి సమస్య తీర్చిన సర్పంచ్.



ఊట్కూర్, ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర) : ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ నాలుగోవార్డులో సర్పంచు కొల్లంపల్లి అంజయ్య గత పది ఏళ్ల నుండి నెలకొన్న త్రాగునీటి ఎద్దడిని ఎట్టకేలకు బుధవారం పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలు సిసి రోడ్లు పారిశుద్ధ్యం పనులు వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తానన్నారు. ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలనికోరారు. వార్డు సభ్యుడు గుడిసె చిన్నరాజు మాట్లాడుతూ సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తో మాట్లాడి పైపు లైన్ కు భూమిపూజ చేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. వార్డ్ ప్రజలు త్రాగునీటి సమస్య తీరడంతో హర్షం వ్యక్తం చూస్తూ ధన్యవాదాలుతెలిపారు. త్రాగునీరు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి,వార్డ్ సభ్యులునేడుగం రాఘువేంద్ర, చెన్నా రెడ్డి,వెంకటేష్ గౌడ్,నాయకులు పత్తి ఆంజనేయులు, అశోక్, నరేష్, గుంతలి నర్సింహా, తిరుపతి, కె. బి. నరేష్, సప్పటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఊట్కూర్ గ్రామసభ విజయవంతంచేయండి

ఊట్కూర్, ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఊట్కూర్ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఎం రేణుక భరత్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 1 నుండి గ్రామపంచాయతీలో ప్రభుత్వ పథకాలు నిధుల వివరాలు తదితర అంశాలు చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభ కు పాలకవర్గం సభ్యులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి గ్రామ సభను జయప్రదం చేయాలని కోరారు.

# గ్రామ సభల నిర్వహణ పై సమీక్షా

## 99 రోజుల ప్రణాళికలో బాగంగా నేటి నుండి గ్రామ సభలు

మల్హర్, ఏప్రిల్ 01, విజన్ ఆంధ్ర :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో బాగంగా నేటి నుండి మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక గ్రామ సభల నిర్వహణ పై మండల కేంద్రమైన తాడిచెర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంఛార్జి ఎంపీడీఓ శ్రీరామ్మూర్తి అద్యకతన ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ సభలో ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని తెలిపారు. గ్రామసభలలో ప్రజలకి రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని, రైతు భరోసా, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన వారికి పథకాలను అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని అన్నారు. సభలలో



ప్రజలతో మాట్లాడించాలని, గ్రామసభల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామసభలపై కార్యదర్శులకు దిశా నిర్దేశం

సింగరేణి,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -(99) రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యదర్శులకు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఇప్పటివరకు చేపట్టిన,చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని అన్నారు.మండల స్థాయి సమావేశం ఈనెల 16వ తారీఖున నిర్వహించబడుతుందన్నారు.ఈ గ్రామ సభలను రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించి సభను ప్రారంభించాలని అన్నారు. గ్రామ సభలో సర్పంచ్‌తో పాటుపాలకవర్గం, అధికారులు, ప్రజలు హాజరవ్వాలని సూచించారు.ఈ సభలో సీఎం సందేశాన్ని చదివి వినిపించి ప్రభుత్వం సాధించిన విజయాలు,ఆరు గ్యారెంటీల పై అవగాహన కల్పించి, పథకాలకు అర్హులను గుర్తించాల్సి ఉంటుందని



అన్నారు.ప్రజా సమస్యల కోసం ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేసి పరిష్కారాలపై కార్యచరణ రూపొందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్,సూపరిండెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపాడు లో 50 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**బూర్గంపహాడ్ గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక చొరవచూపుతున్న ఎమ్మెల్యే పాయం.**

**సుమారు రూ.50 లక్షల వ్యయంతో పలు సీసీ రోడ్లు, డ్రైనేజీలు మంజూరు**

**నేడు శంకుస్థాపనల కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన సర్పంచ్,ఉపసర్పంచ్**

**అభివృద్ధి పనుల మంజూరుపై సంతోషం వ్యక్తంచేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామ ప్రజానీకం**

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 1( విజన్ ఆంధ్ర ) : బూర్గంపహాడ్ పంచాయతీ అభివృద్దే, లక్ష్యంగా, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత "గౌరవ శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారి ప్రత్యేక చొరవ, కృషితో, స్థానిక పెద్దలు, పాలకవర్గసభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో సుమారు 50బిలక్షల వ్యయంతోకూడిన పలు సీసీ రోడ్లు"డ"డ్రైనేజి నిర్మాణాలలో భాగంగా నూతన సీసీ రోడ్ శంకుస్థాపన ప్రారంభోత్సవాలకు శ్రీకారంచుట్టిన బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ మందా నాగరాజు గారు, ఉప సర్పంచ్ శ్రీ గుండె వెంకన్న ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సెక్రటరీ ప్రభాకర్ గారు,ాజు చారి గారు, స్థానిక నాయకులు భజన సతీష్ కుమార్ గారు, చిప్పా



రాజు గారు, ప్రవీణ్ గారు, భజన ప్రసాద్ గారు పాలకవర్గ సభ్యులు, స్థానిక పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ ధర్మకర్తల బాధ్యతల స్వీకరణ

## - స్వాగతం పలికి సన్మానించిన భాజపా నేతలు

చేవెళ్ల,ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): దేవాలయ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం అని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని శ్రీ బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్తలుగా బాధ్యతలు స్వీకరించిన రాఘవేంద్ర చారి, వైభవ్ చారిని బుధవారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన ధర్మకర్తలు సమర్థవంతంగా సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే గణేష్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, అశోక్, అభిలాష్ రెడ్డి, అర్చకులు దేవుని వామనాచార్యులు, రమాకాంత్ (కన్న), అనంత్ చారి, భక్తులు పాల్గొన్నారు.



# భద్రతా నిబంధనలు ఎక్కడ? సెల్లార్ గుంతలో ప్రాణాలతో పోరాడుతున్న యువకుడు



గాజులరామారం, (విజన్ ఆంధ్ర); : నగరంలో వేగంగా పెరుగుతున్న నిర్మాణాల మధ్య భద్రతా నిబంధనలు పూర్తిగా విస్మరించబడుతున్నాయా? అనే ప్రశ్నకు గాజులరామారం ఘటన స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. నిన్న సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలతో పోరాడుతున్నాడు.

**నిర్లక్ష్య తవ్వకాలే ప్రమాదానికి కారణం:**

గాజులరామారం ప్రాంతంలో హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణం కోసం తవ్విన లోతైన సెల్లార్ గుంత చుట్టూ ఎలాంటి రక్షణ చర్యలు లేకపోవడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. పక్కనే ఉన్న భవనాల భద్రతను పట్టించుకోకుండా తవ్వకాలు కొనసాగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఒక్కసారిగా కుప్పకూలిన వాష్‌రూమ్:**

సమీపంలోని భవనంలో ఆన్‌లైన్ డెలివరీ సంస్థలో పనిచేస్తున్న సాయికుమార్ (27) నిన్న సాయంత్రం విధుల్లో ఉండగా వాష్‌రూమ్‌కు వెళ్లాడు. అదే సమయంలో నేల బలహీనపడటంతో వాష్‌రూమ్ భాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో అతను నేరుగా లోతైన సెల్లార్ గుంతలో పడిపోయాడు. శిథిలాలు అతనిపై పడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు.

**ప్రాణాపాయ స్థితిలో చికిత్స:**

ప్రమాదాన్ని గమనించిన తోటి ఉద్యోగులు వెంటనే అత్యవసర సేవలకు సమాచారం అందించారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అతన్ని సురక్షితంగా బయటకు తీసి సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

**బిల్డర్‌పై చర్యల కోసం డిమాండ్:**

ఈ ఘటనతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రతా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపట్టడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడుతున్నారు. బాధ్యులైన బిల్డర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు:**

నివాస ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భద్రతా ప్రమాణాలు అమలు చేయడంలో విఫలమవుతున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ఓసి-5 ప్రాజెక్టులో రికార్డు స్థాయి ఉత్పత్తి, రవాణా

**=34 లక్షల టన్నులకుపైగా రవాణాతో నూతన రికార్డు**

**=ఉద్యోగులకు బహుమతులు, మిఠాయిలతో అభినందనలు తెలిపిన జీఎం డీ.లలిత్ కుమార్**

గోదావరిఖని ఏప్రిల్ -01(విజన్ ఆంధ్ర) : రామగుండం ఆర్.జి.1 ఏరియాలోని ఓసి-5 ప్రాజెక్ట్ ఈ ఆర్థిక సంవత్సరంలో అత్యుత్తమ పనితీరుతో రికార్డు స్థాయి ఉత్పత్తి, రవాణాను నమోదు చేసింది. ప్రాజెక్ట్‌కు కేటాయించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యం 32,00,000 టన్నులు కాగా, బొగ్గు రవాణా లక్ష్యం 33,39,798 టన్నులుగా నిర్దేశించారు. ఈ లక్ష్యాలను అధిగమిస్తూ, ప్రాజెక్ట్ ఉద్యోగులు 34,09,365 టన్నుల బొగ్గు రవాణాతో అత్యధిక రికార్డును నెలకొల్పారు.

ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకుని ఆర్.జి.1 ఏరియా జీఎం డీ. లలిత్ కుమార్ జీడీకే ఓసి-5 ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులను అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. అలాగే సంతోషాన్ని పంచుకుంటూ మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, అందరి సమిష్టి కృషి, పరస్పర సహకారం, సమన్వయం, క్రమశిక్షణ, అంకితభావం వల్లే ఈ రికార్డు సాధ్యమైందని ప్రశంసించారు. ఈ విజయానికి కారణమైన సింగరేణి సంస్థ చైర్మన్ మరియు డైరెక్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ అద్భుత విజయాలు ఆర్.జి.1 ఏరియాకు గర్వకారణమని పేర్కొన్న జీఎం, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ఇవి స్ఫూర్తినిస్తాయని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన లక్ష్యాలను కూడా ఇదే ఉత్సాహంతో అధిగమించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమములో గుర్తింపు సంఘం ఎఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, స్టాటుటరి మేనేజర్ రమేష్ బాబు, మేనేజర్ అనిల్ గబాలే, డిజియం క్వాలిటీ బ్రహ్మాజీ, సియంవోఎఐ ఆర్.జి.1 ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమౌళి, గని క్వాలిటీ ఇంచార్జ్ ఏ.రవి, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ ఆర్ మహేష్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరి గుర్రం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోలూర్ లో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

తానూర్, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): మండలంలోని కోలూర్ గ్రామ ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు, ప్రభుత్వం నుంచి మంజూరైన సుమారు రూ, 8.7 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులను గ్రామ సర్పంచ్ బోడ్కే మాధవరావు ప్రారంభించారు, ?పాఠశాల భద్రత, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్షద్, నాయకులు అల్తాఫ్, సాయినాథ్, కారోబారి నర్సారెడ్డి, వార్డు సభ్యులు,ఫీల్డ్ పోతన్న, గ్రామస్తులు



## అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప నిదురిపై సూర్య భగవానుడు కిరణాలు

విజన ఆంధ్ర బాల్కొండ టౌన్ ( ఏప్రిల్ 1)లి: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప నుదుటిపై సూర్య భగవానుడి తిలకం నేడు అయ్యప్ప జయంతి సందర్భంగా బాల్కొండ అయ్యప్ప ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు స్వామివారికి హారతి అభిషేకం చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం

బెల్లంపల్లి, ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని 15వ వార్డులో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కౌన్సిలర్ చింతల వసంత ప్రారంభించారు. మూడు నెలలపాటు అందించనున్న రేషన్ బియ్యాన్ని అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రేషన్ బియ్యం ఎటువంటి అక్రమాలకు గురికాకుండా పకడ్బందీగా పంపిణీ చేయాలని డీలర్‌ను ఆదేశించారు.

మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి అందించడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇది ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు పెద్ద మద్దతుగా నిలుస్తుందని పేర్కొన్నారు.



## పారిశుధ్య కార్యక్రమాలు పాటించిన ఎన్ఎస్ఎస్ శిబిరం విద్యార్థులు

మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర :ఎన్టీఆర్ గవర్నమెంట్ డిగ్రీ మహిళ కళాశాల విద్యార్థినీలు ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 1 , 3 ఆధ్వర్యంలో టంకర మరియు పెద్దపలుగు తాండ గ్రామలలో నిర్వహించే సమ్మర్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా హనుమాన్ టెంపుల్ వద్ద పరిశుభ్రత – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. టంకర స్కూల్ హెడ్ మాస్టర్ రామకృష్ణారెడ్డి , వాలెంటీర్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉన్నత లక్ష్యం సాధించడం,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం , సమయపాలన, టీమ్ వర్క్ అలవర్చుకోవడం మొదలైన విషయాల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. యన్. మార్కండేయ, కలమ్మ ఉప సర్పంచ్ బి. వెంకటేష్, చీం వాలంటీర్స్ పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కేంద్రంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను వినతిపత్రం అందజేత



విజన్ ఆంధ్ర బాల్కొండ టౌన్ ( ఏప్రిల్ 1)లి: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని గుట్టమీద అంజన్న గుడి ముందర అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని బాల్కొండ బీజేపీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అంబటి నవీన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఈఓ గార్లకు వినతి పత్రం ఇచ్చారు. బాల్కొండ లోని గుట్టమీద హనుమాన్ గుడి ముందు ఉన్న స్థలం లో ఒకవర్గం వారు అక్రమ నిర్మాణం చేపట్టినారు. ఎటువంటి అధికారిక పర్మిషన్లు లేకుండానే వారి ఇష్టారాజ్యం గా పనులు ప్రారంభించారు. ఆ స్థలం యొక్క డాక్యుమెంట్స్ క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్య తీసికోగలరు. పర్మిషన్ లేకుండా అట్టి స్థలం లో ఎటువంటి నిర్మాణం చేపట్టకుండా అడ్డుకోగలరని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు సెక్రటరీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ మం, ఉపాధ్యక్షులు కాలరవి, బూసం సత్యనారాయణ, ఐటీ సెల్ మం కన్వినర్ కొత్తింటి రాకేష్, బీజేవైఎం మం, ప్రధానకార్యదర్శి ఆరెపల్లి రవీందర్, మం నాయకులు సుంకం శ్రీనివాస్, ఉట్నూర్ రాంకిషన్, తోపారం అశోక్, లింగం, తోట నాగేష్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు...

చింతకాని మార్చ్ 29 విజన్ ఆంధ్ర : మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జల్లి ఉపేందర్ సుమలతల కుమార్తె తేజశ్రీ ఓణీల వేడుకకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం పార్టీ ముఖ్య కార్యకర్తలతో ముచ్చటించారు కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, మత్స్యశాఖ అధ్యక్షులు జలగనబోయిన కృష్ణ, ఆకుల చంద్రయ్య, రైతు సంఘం నాయకులు గడ్డం శ్రీనివాస్, నన్నక నరసింహారావు, నన్నక గోవిందరావు, పటేటి గోపయ్య, లోయ మల్లేష్, వైస్ సరచు దొడ్డ వీరబాబు, జానపాటి శంకర్ పటేల్, శ్రీకాంత్, బండ్ల బబ్లీ, పటేట్ యాదగిరి, జానపాటి పానకాలు, నన్నక పెద్ద నరసింహారావు పాల్గొన్నారు.

## శ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు

కేశంపేట ఏప్రిల్ 1 ( విజన్ ఆంధ్ర ) కేశంపేట మండల పరిధి లోనిభైర్ ఖాన్ పల్లి గ్రామంలో బుధవారం ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు జరిగాయి. వేడుకలో పాల్గొన్న శ్రీ గిరీష్ నాయర్ గురు స్వామి (పాలమాకుల) మరియు మంగళిగూడ ప్రభాకర్ రెడ్డి గిరీష్ నాయర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దక్షిణ భారతదేశంలో 41 రోజుల మండల దీక్ష శబరిమల దర్శనానికి ముందు భక్తులు 41 రోజులపాటు నల్లని వస్త్రాలు ధరించడం సదా శాఖాహారం తినడం సూర్యోదయానికి ముందే నిద్ర లేవడం క్రోధ కామాలను విడిచిపెట్టడం నిరంతరం భగవంతుని స్మరించడం వంటి కఠినమైన నియమాలను పాటిస్తారు. ఇది కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు జీవన శైలిలో సంపూర్ణ పరివర్తన ఆధ్యాత్మిక ఎదుగుదలకు త్యాగం చిత్తశుద్ధి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఖాన్ పల్లి భైర్ ఖాన్ పల్లి గ్రామ నాయకులు బైకని శివ కుమార్ యాదవ్. వార్డు మెంబర్ సభవత్ రాజు నాయక్. గాన్నోజో ద్రోణ చారి. కావలి సుధాకర్. గాన్నోజు గిరి. శ్రీనివాస్. విక్రమ్ రెడ్డి. శివ యాదవ్. కావలి కృష్ణ. సభావత్ భాస్కర్ నాయక్. అమ్ములు. పాల్గొన్నారు.

## ధర్మపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై తహసిల్దార్‌కు విన్నపం

పెన్ పహాడ్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): పెన్ పహాడ్ మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డిని ధర్మపురం సర్పంచ్ దొంగరి దివ్య లింగస్వామి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన ఒక కీలక విన్నపాన్ని ఆయనకు అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ధర్మపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పిఏసిఎస్ (గ్రూజూ) ద్వారా నిర్వహిస్తున్నారని, ఈ ఏడాది కూడా అదే విధానాన్ని కొనసాగించాలని సర్పంచ్ కోరారు. ఐకెపి (×ఖూ) ద్వారా కాకుండా, రైతులకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న పిఏసిఎస్ ద్వారానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో సోమ్లా నాయక్, లక్ష్మణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ నల్లాలకు ఆన్‌ఆఫ్‌లు కరువు



గద్వాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) మల్దకల్ మండల పరిధిలో తాటికుంట గ్రామంలో తాగునీటి వృథా తీవ్రంగా జరుగుతోంది. మిషన్ భగీరథ నల్లాలకు ట్యాప్‌లు అమర్చకపోవడంతో ఉదయం, రాత్రి తేడా లేకుండా నీరు నిరంతరం పారిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విలువైన తాగునీరు నేలపాలవుతోంది నల్లాల నుంచి పారే నీరు మురుగు కాలువల గుండా ప్రవహించి పొలాల్లో చేరుతోంది. దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి వృథాతో పాటు గ్రామంలో అస్వచ్ఛత పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు ఈ సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రతి నల్లాకు ఆన్‌ఆఫ్ ట్యాప్‌లు అమర్చి నీటి వృథాను అరికట్టాలని వారు కోరుతున్నారు.

## ఎదుర్కోలు వేళ స్వామి--అమ్మవార్ల అనురాగ దర్శనం

ఒంటిమిట్ట, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామాలయం చెంత కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవమూర్తుల శోభాయాత్ర కల్యాణవేదిక వరకు వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా కల్యాణవేదిక వద్ద ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఎదురెదురుగా ఉంచి పూలమాలలు మార్చుకునే ప్రక్రియనే ఎదుర్కోలు ఉత్సవం అంటారు. ఎదుర్కోలు ఉత్సవంలో అమ్మవారి తరపున అర్చకులు శ్రీ శ్రీనివాస్, స్వామివారి తరపున శ్రీ రాజేష్‌స్వామి పాల్గొన్నారు.

## మాజీ కేంద్రమంత్రి చే మరో ఉగాది పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



కడప , ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) సమాజ సేవలో గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు తన వంతుగా వివిధ రకాల సేవలు అందిస్తున్న సందర్భంగా శ్రీ పరాభవనామ సంవత్సరం 2026 ఉగాది పురస్కారాన్ని హైదరాబాదులోని రవీంద్ర భారతి మొదటి అంతస్తులో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల, దా,, చక్రవర్తి యాదవ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తు, ఆధ్యాత్మికంగా, సామాజికంగా ప్రజలతో కలిసి పనిచేస్తున్నందుకు విశ్రాంత కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం, ఎంవి రావు ఫౌండేషన్ అధినేత లీలా మోహన్ కృష్ణ, మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ వేణుగోపాల చారి, విశ్రాంత జడ్జి మల్యాద్రి, న్యూ కంబాల శివ లీలా రెడ్డి, అష్టావధాని సురభి శంకర శర్మ మీరు నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు ఇచ్చి వారి చేతుల మీదుగా నన్ను సత్కరించడం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బి ఎన్ నారాయణరెడ్డి తెలిపారు నేను ఇంతటి ఆనందాన్ని అనుభూతిని పొందడానికి నాకు స్ఫూర్తిదాత పోలీస్ అధికారి విసి సజ్జనార్ అని అన్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నారాయణరెడ్డి ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ప్రతి ఒక్కరికి అనాధలకు, దిక్కులేని వారినీ దగ్గరకు తీసుకొని వారికి ఆశ్రయం కల్పిస్తూ ఎంతో సేవ్ చేస్తున్నాడని వారు కొనియాడారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నాకు ఇంతటి ఘన సన్మానం చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు

## అభివృద్ధి ప్రణాళిక పైన సమావేశం



ముధోల్:ఏప్రిల్ 01:విజన్ ఆంధ్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ముధోల్ గ్రామ పంచాయతీ ఆవరణలో నేడు (గురువారం) నిర్వహించనున్న గ్రామ సభకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరు కావాలని గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీ ఒక ప్రకటనలో కోరారు. ఈ సభలో ప్రభుత్వ పథకాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించనున్నట్లు తెలిపారు.

ముధోల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు జరగనున్న గ్రామ సభలో, ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు, గ్రామాభివృద్ధికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

గ్రామ సభలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై సమగ్రంగా చర్చించడం, ప్రజల సందేహాలను నివృత్తి చేయడం, గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు ఈఓ అన్వర్ అలీ పేర్కొన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు ఈ సమావేశంలో పాల్గొని, గ్రామాభివృద్ధికి తమ సూచనలు, సలహాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గ్రామ సభలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల ఆధారంగా గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇది గ్రామాభివృద్ధిలో ఒక కీలకమైన ముందడుగు అని భావిస్తున్నారు.

## జిల్లాలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ -ఆర్డీఓ శ్రీనివాసరావు

గద్వాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) జిల్లాలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆర్డీఓ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు

జిల్లాలోని వివిధ గ్రామాలలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయబడినట్లు తెలిపారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం అలంపూర్ మండలంలోని అలంపూర్-2602009, క్యాతూర్-2601021 గ్రామాలు,ఉండవెల్లి మండలంలోని బోన్కూర్-2611010 గ్రామం, మానోపాడు మండలంలోని చందూరు-2609014, నారాయణపూర్-2609015,అయిజ మండలంలోని జడదొడ్డి-2605030, కూడకనూరు-2605038,అయిజ-2605046గ్రామాలు,అలాగే రాజోలి మండలంలోని పడమటిగార్లపాడు-2610001, పచ్చర్ల-2610020 గ్రామాలు,వడ్డేపల్లి మండలంలోని పైపాడు-2612006 గ్రామం, ఎర్రవల్లి మండలంలోని వల్లూరు-2613001, రాజశ్రీ గార్లపాడు-2613006 గ్రామాలు, ఇటిక్యాల మండలంలోని మొగిలిరావలచెరువు గ్రామాలలో ఎఫ్.పి.ఎస్ డీలర్ ఖాళీలు భర్తీ చేయబడనున్నట్లు తెలిపారు. పై గ్రామాలకు చెందిన స్థానిక అర్హత కలిగిన అభ్యర్థులు ప్రభుత్వ మార్గదర్శకాలు,అర్హతలు మరియు రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ వారీగా ఖాళీల వివరాలు, అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు మరియు దరఖాస్తు విధానం సంబంధిత తహసీల్దార్ కార్యాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో 15-04-2026 సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించవలసి ఉంటుందని, గడువు తేదీ అనంతరం అందిన దరఖాస్తులు ఏ విధంగానూ పరిగణించబడవని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కోరారు.

## ఆర్జీ-1 ఏరియాలో నూతన ఆర్థిక సంవత్సర ఆరంభానికి ధనలక్ష్మి దేవి పూజ

**=లాభాల దిశగా సింగరేణి ముందుకు సాగాలని ఆకాంక్ష.**

**=జీఎం డి. లలిత్ కుమార్**

గోదావరిఖని ఏప్రిల్-01(విజన్ ఆంధ్ర) : సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకుని ఫైనాన్స్ మరియు అకౌంట్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ధనలక్ష్మి దేవి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీఎం (ఫైనాన్స్) ధనలక్ష్మి బాయి అధ్యక్షత వహించగా, ఆర్జీ-1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలతో ప్రారంభమై మార్చితో ముగుస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం తొలి రోజున ధనలక్ష్మి దేవి పూజ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ మరింత ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచుకుని లాభాల బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, లక్ష్మీ దేవి కృపాకటాక్షాలు అందరికీ లభించాలని కోరారు. ఫైనాన్స్ మరియు అకౌంట్స్ విభాగానికి చెందిన అధికారులు, ఉద్యోగులు ఈ పూజలో పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం విజయవంతంగా సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, యస్.ఓ టు జియం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీరు రాంమోహనరావు, ఎజియం నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అకౌంట్స్ అధికారులు క్రాంతి కుమార్, సౌమ్య ఇతర అధికారులు, లక్ష్మీరాజు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు

# హనుమాన్ దీక్ష స్వాముల సందడి ప్రారంభం



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 01: కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ పాపిరెడ్డి నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో హనుమాన్ దీక్ష స్వాముల సందడి మొదలైంది. పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములు మండల దీక్షలు చేపట్టారు.

శంకర్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్న వితరణ..

శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మాల దీక్ష స్వాముల కోసం అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు పెద్ద ఎత్తున హాజరై శ్రీరామ హనుమాన్ భక్తి పాటలతో భజన చేసిన అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# ఉదయ్ సేవలు వినలేనివి – ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం టౌన్ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర ) : అనంతపురం రూరల్ మండల పరిధిలోని రూరల్ గ్రామపంచాయతీ సర్పంచి ఉదయ్ శంకర్ చేసిన సేవలు ఎనలేనివని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కొనియాడారు కొనియాడారు. ఈ సందర్భంగా బుధవారం అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ముందు బాగాన ఏర్పాటుచేసిన నూతన నీటి ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభించారు. రామకృష్ణ కాలనీలో సచివాలయం పక్కన మరొక నూతన ట్యాంకును ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు అంకితం చేశారు. అనంతరం గురువారంతో సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంలో పంచాయతీలోని సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి మాట్లాడుతూ సర్పంచ్ ఉదయ శంకర్ సిసి రోడ్లు మంచినీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ఉదయ శంకర ను అభినందించారు. అనంతరం సర్పంచి ఉదయ శంకర్ మాట్లాడుతూ తన పదవి కాలమంతా పంచాయతీ ప్రజల కోసం కేటాయించడం జరిగిందని అందులో భాగంగానే పంచాయతీ అభివృద్ధి కోసం దాదాపు పాతిక కోట్లు పైగా అభివృద్ధి చేయడం జరిగిందని తాను తలచిన అభివృద్ధిని తన హయాంలో జరగడం చాలా సంతోషకరమని ఉదయ్ శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పంచాయతీ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆయన సతీమణి కుమారుడు ఉదయ శంకర్ ను ఘనంగా సన్మానించారు.

# దుబ్బాతండాలో తాగునీటి కల్లోలం:

## 30 ఏళ్ల నాటి బోరింగ్ తొలగింపుపై తండావాసుల ఆగ్రహం



పెన్ పహాడ్, ఏప్రిల్ 1(విజన్ ఆంధ్ర ) : మండల పరిధిలోని దుబ్బాతండా గ్రామ పంచాయతీలో గత 30 ఏళ్లుగా ప్రజల దాహార్తిని తీరుస్తున్న బోరింగ్‌ను 'అనుకోని కారణాల' నెపంతో తొలగించడంపై తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు దశాబ్దాలుగా నమ్మకమైన నీటి వనరుగా ఉన్న బోరింగ్‌ను తొలగించడం వల్ల గ్రామస్థులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఇప్పటికే పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నట్లు వారు తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉందని, తక్షణమే బోరింగ్‌ను పునఃప్రారంభించి తమ దాహార్తిని తీర్చాలని తండావాసులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య భాస్కర్, మాజీ సర్పంచ్ నరహరి, నునవత్ సైదా, హనుమా నాయక్, బాలు, బిక్కు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో జానయ్య వివరణ:

ఈ సమస్యపై ఎంపీడీవో జానయ్యను వివరణ కోరగా.. బోరింగ్ తొలగింపు అంశం తమ దృష్టికి రాలేదని, అతి త్వరలోనే ఈ సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని వారు తెలిపారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా సైబరాబాద్‌లో మద్యం దుకాణాలకు తాత్కాలిక మూసివేత

## ఏప్రిల్ 2న ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్‌లు మూసివేతకు ఆదేశాలు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర); సైబరాబాద్ పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజా శాంతి, సామాజిక సౌహార్దం దృష్ట్యా ఏప్రిల్ 2, 2026న ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు మరియు రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్‌లు మూసివేయాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే స్టార్ హోటళ్లలోని బార్‌లు, నమోదు చేసిన క్లబ్‌లలోని బార్‌లకు ఈ ఆంక్షలు వర్తించవని స్పష్టంచేశారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# పాడి పశువులకు ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్



దౌల్తాబాద్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): కోనాపూర్ గ్రామంలో పాడి పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఎఫ్ఎండీ వ్యాక్సినేషన్ క్యాంపును బుధవారం నిర్వహించి టీకాలు వేశారు.పశువుల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించేందుకు ఈ వ్యాక్సినేషన్ ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ అందె రుక్మిణీ రాజిరెడ్డి తెలిపారు. పశుసంవర్ధక శాఖ సూచనల మేరకు ప్రతి పాడి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆరోగ్య సంరక్షణలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచమి రాజు, వెటర్నరీ సిబ్బంది వీలల్ఓ సుదర్శన్,ఓఎస్ లు, వెంకటయ్య,శిల్ప పాల్గొన్నారు.

# జెఎన్‌టియుహెచ్‌లో 'వృద్ధి 2026' కల్చరల్ ఫెస్ట్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 01: జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కు చెందిన బిబిఎ మరియు ఎంబిఎ విద్యార్థులు 'వృద్ధి 2026' అనే మేనేజ్‌మెంట్ మరియు కల్చరల్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ ఫెస్ట్ 2026 ఏప్రిల్ 1 మరియు 2 తేదీలలో జరుగుతోంది.

'వృద్ధి 2026'ను మార్స్ టెలికాం సీఈఓ మహేష్ సుందరేశన్, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎస్. పద్మాకర్ రావు, ఐబిఎం కన్సల్టింగ్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ శ్రీ బి. దీపక్ మరియు జేఎన్‌టీయూహెచ్, యూసీఎంహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సింధు ప్రారంభించారు.

తన ప్రారంభోపన్యాసంలో, మహేష్ సుందరేశన్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించారు. సంస్థలలో వ్యవస్థాపకత, నాయకత్వం, స్వీయ అభివృద్ధి మరియు వృత్తిపరమైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం యొక్క పాత్రను మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో అవసరమైన కీలక నైపుణ్యాలను కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భవిష్యత్ పరిశ్రమ అవసరాలను తీర్చడానికి విద్యార్థులు నిరంతరం తమను తాము ఉన్నతీకరించుకోవాలని ఆయన ప్రోత్సహించారు.

దేశ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దడంలో యువత మరియు జెన్ జెడ్ యొక్క ముఖ్యమైన పాత్ర గురించి డాక్టర్ ఎస్. పద్మాకర్ రావు మాట్లాడారు. స్టార్టప్‌లు ప్రస్తుత అవసరమని ఆయన నొక్కిచెప్పారు మరియు వ్యవస్థాపక అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు తమను తాము సిద్ధం చేసుకోవాలని కోరారు. మహమ్మారి అనంతరశీ సరఫరా గొలుసు నిర్వహణ యొక్క ప్రాముఖ్యత గురించి మరియు ప్రపంచవ్యాప్త అంతరాయాలను తగ్గించడానికి భారతదేశం ఎలా ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందనే దాని గురించి కూడా ఆయన చర్చించారు.

సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, బి. దీపక్ నైపుణ్యాభివృద్ధి, అనుకూలత మరియు సకాలంలో ఫలితాలను అందించడం యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గడువులను పాటించడం మరియు వృత్తిపరమైన నిబద్ధతను ప్రదర్శించడం కార్పొరేట్ ప్రపంచంలో గణనీయమైన మార్పును తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు.

జ్ఞానం, ప్రతిభ మరియు నైపుణ్యాలను ఏకీకృతం చేస్తూ, విద్యార్థులకు కలిసి పనిచేయడానికి, పోటీపడటానికి మరియు శ్రేష్ఠతను చాటుకోవడానికి ఒక వేదికను అందించే మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌గా వృద్ధి 2026 యొక్క ప్రాముఖ్యత గురించి డాక్టర్ సింధు మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, జట్టుకృషి, నెట్‌వర్కింగ్ సామర్థ్యాలు మరియు పరిశ్రమ అనుభవాన్ని పెంపొందించుకోవడానికి సహాయపడతాయని ఆమె నొక్కి చెప్పారు.

ప్రసంగకర్తలందరూ నిరంతర అభ్యసనం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉన్నతీకరించుకోవడం, నైపుణ్యాలను పెంచుకోవడం మరియు పరిస్థితులకు అనుగుణంగా మారగలగడం వంటి అంశాలపై నొక్కి చెప్పారు. ఈ అంశాలు సంస్థాగత అవసరాలకు అనుగుణంగా ఉండాలని వారు సూచించారు.

'పరిశ్రమకు సంసిద్ధత' అనే అంశంపై ఒక ప్యానెల్ చర్చను కూడా నిర్వహించారు. 'క్యాంపస్ నుండి కార్పొరేట్‌కు పరివర్తన' అనే ఇతివృత్తం చుట్టూ జరిగిన ఈ ప్యానెల్ చర్చలో, హెచ్ఆర్ నిపుణులైన డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్‌కు చెందిన డాక్టర్ కె.వి. మోహన్ రావు, నియాన్ మోటార్స్‌కు చెందిన డాక్టర్ కె. నాగేశ్వర రావు మరియు టాటా గ్రూప్‌కు చెందిన డాక్టర్ జె. ప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధి 2026 యొక్క సాంకేతిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో జేఎన్‌టీయూహెచ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలలు మరియు బిజినెస్ స్కూల్స్ నుండి 370 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి...

## వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు



కొడిమ్యాల, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర ) కొడిమ్యాల, బుధవారం: మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పురుషులు జోగు ఎత్తుకొని డప్పు జప్పులతో శివశక్తుల పూనకాలతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు.పట్నాల సందర్భంగా గ్రామానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, గ్రామంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది. స్థానికులు, యువకులు స్వచ్ఛందంగా ఏర్పాట్లలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శివధనుర్భంగాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి రాజసం

ఒంటిమిట్ట, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర )ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్ని గుర్తుచేసేద శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓలు శ్రీమతి ప్రశాంతి, శ్రీ శివప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడ్యాల గ్రామంలో శ్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ

గజ్వేల్ నియోజకవర్గం, 01 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా ములుగు మండలం పరిధిలోని మామిడ్యాల గ్రామ పునరావాస కాలనీ లో దీర్ఘకాలంగా వేధిస్తున్న శ్మశాన వాటిక సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. కాలనీలో శ్మశాన వాటిక లేకపోవడంతో మృతుల అంత్యక్రియల నిర్వహణకు గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, బుధవారం నాడు సర్పంచ్ ఎడ్ల పోచయ్య ఆధ్వర్యంలో స్థల పరిశీలన మరియు భూమి పూజ నిర్వహించారు. ములుగు ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్వయంగా కాలనీని సందర్శించి, శ్మశాన వాటిక నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి సరిహద్దులను చూపించారు. రెవెన్యూ అధికారులు స్థలాన్ని అప్పగించిన వెంటనే, సర్పంచ్ ఎడ్ల పోచయ్య, గ్రామ ప్రముఖులతో కలిసి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మామిడ్యాల గ్రామం ఏర్పాటు జరిగినప్పటి నుండి శ్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎట్టకేలకు స్థలం కేటాయించేలా కృషి చేశామని తెలిపారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణ, మాజీ సర్పంచ్ సత్తయ్య చారి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అనిల్, రంగయ్యా, స్వామి, బాలకృష్ణ, పొట్ట గణేష్, పొట్ట రఘు, భాస్కర్, జీడికంటి స్వామి, సత్తయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



### అన్ని గ్రామాల్లో గ్రామసభలు తప్పనిసరి...
### నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు...
### ఎంపీడీవో కృష్ణ ప్రసాద్...

విజన్ ఆంధ్ర ( శంకరపట్నం ఏప్రిల్ 1) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా ఎదుగుదలకు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామంలో గల రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభల అవగాహన సదస్సు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు సంబంధిత శాఖ అధికారులకు ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులకు అవగాహన కల్పించి, ప్రజా సంక్షేమం కోసం తమ వంతు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి ఉదయం 10 గంటల నుండి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏకధాటిగా నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజా సమస్యలను స్వీకరించి నివేదికలు తయారు చేసి, మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని, గ్రామసభల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వము ఆయా జీపీలకు 10 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, గ్రామసభల నిర్వహణ సమయంలో సౌండ్ సిస్టం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రకటన పత్రాలు, ప్రజలకు సంక్షేమ పథకాల అవగాహన కోసం టీవీలను సభలో ఏర్పాటు చేసుకోవాలని కల్పించాలని, ప్రజాలకు తాగునీటి సౌకర్యం ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.





గ్రామసభల నిర్వహణ కోసం సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరంగా చర్యలు తప్పవని ఆయా శాఖల అధికారులను ఎంపీడీవో హెచ్చరించారు.

సర్పంచులకు గౌరవం ఇవ్వండి...

అవగాహన సదస్సులో సర్పంచ్ కుమార్ యాదవ్ ఆవేదన...

స్పందించిన అధికారులు...

శంకరపట్నం మండల పరిధిలో రాజకీయాలకు అతీతంగా గ్రామస్థాయి అధికారుల నుండి, మండల స్థాయి అధికారుల వరకు సర్పంచి గ్రామ ప్రథమ పౌరులుగా గెలిచిన తమకు గౌరవం ఇస్తూ, రాజ్యాంగాన్ని కాపాడాలని, గ్రామసభల అవగాహన సదస్సు కు హాజరైన మెట్ పల్లి గ్రామ సర్పంచ్ కొయ్యడ కుమార్ యాదవ్ సమావేశంలో మండల లోని అన్ని గ్రామాల్లో గల సర్పంచులను ప్రజలు అక్కున చేసుకుని, సర్పంచ్ గా పార్టీలకు అతీతంగా గెలిపించారని, కొన్ని గ్రామాల్లో, అధికార పార్టీకి చెందిన, గ్రామ వార్డు సభ్యులకు ఇస్తున్న విలువ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులుగా గెలిచిన తమకు ఇవ్వడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తాసిల్దార్ కే సురేఖ, ఎంపీ ఓ కాసగోని ప్రభాకర్, డిప్యూటీ తాసిల్దార్ ఖాదర్, మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ మల్లేశం, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాల్‌టెక్స్ మెయిన్ రోడ్డుపై ప్రమాదాలకు చెక్ -- కౌన్సిలర్ చింటు చొరవతో శుభ్రత పనులు

బెల్లంపల్లి ఏప్రిల్ 1 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డులోని కాల్‌టెక్స్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా కల్వర్ట్ నిర్మాణంలో కంకర, ఇసుక పేరుకుపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు మున్సిపల్ కౌన్సిలర్ దొంగల రాజ్ కుమార్ యాదవ్ (చింటు) దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. తన సొంత ఖర్చులతో బ్లేడ్ ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి రోడ్డుపై పేరుకుపోయిన కంకర, ఇసుకను తొలగిస్తూ శుభ్రత పనులు చేపట్టించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతల శ్రీనివాస్, హనీఫ్, సాధు వేణు, గాజనవేణి గజేందర్, బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ మాల విరమణకు పాదయాత్ర విజయవంతం

దౌల్తాబాద్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర): హనుమాన్ మాల విరమణ కార్యక్రమంలో భాగంగా సీతారాంపల్లి హనుమాన్ ఆలయం నుంచి కొండగట్టు వరకు సుమారు 135 కిలోమీటర్ల పాదయాత్రను భక్తులు విజయవంతంగా పూర్తి చేశారు. అడ్డగుట్ట గురుస్వామి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ యాత్ర భక్తి భావంతో సాగింది. పాదయాత్రలో పాల్గొన్న భక్తులు నియమ నిష్టలతో హనుమాన్ మాల ధారణ చేసి ప్రయాణం కొనసాగించారు. మార్గమధ్యంలో భజనలు, హనుమాన్ నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కొండగట్టు చేరుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మాల విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రలో సర్పంచ్ బొక్కల నాగరాజు, మామిళ్ల కొండల్, గంగారపు మహేష్, సుంకే వంశీ, బొక్కల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఎమ్మార్ ఆలయాలను సందర్శించిన విద్యార్థులు

మల్హార్, ఏప్రిల్ 01 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఎంపిపిఎస్ రామారావుపల్లి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం విహార యాత్రకు బయలుదేరారు. తాడిచర్లలోని బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీ ఆవరణలో ఉన్న ఆలయాలను సందర్శించి దైవ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆలయాల విశిష్టత, ఆధ్యాత్మికత, మానసిక ప్రశాంతతో పాటు జ్ఞాపకశక్తి పెరిగి చదువు పట్ల శ్రద్ధ చూపేందుకు దోహద పడుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## నూతన తహసిల్దార్ రాజశేఖర్ రెడ్డికి పీఆర్టీయూ ఘన సన్మానం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రెడ్డిని పీఆర్టీయూ మండల, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు. అంతకుముందే మండల విద్యాధికారి (వీజూా) నకిరేకంటి రవి నేతృత్వంలోని ఉపాధ్యాయ బృందం కూడా తహసిల్దార్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షులు సంద్యాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్, జిల్లా నేతలు అల్లాడి సత్యనారాయణ, చందా సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ జి టి ఉపాధ్యాయ సభ్యత నమోదు

బాన్సువాడ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర). ఘనంగా బుధవారం ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ ప్రారంభించారు. బాన్సువాడ మండలంలో గల బోర్లం ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టి సభ్యత్వ నమోదును ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్బం గా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే సిపిఎస్ రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని తీసుకువస్తామని, పి ఆర్ సి కూడా అమలు లోకి తెస్తామని అన్నారు కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన కూడా లేదు, అన్ని ప్రాథమిక పాఠశాల లో ప్రీ ప్రైమరీ ప్రవేశ పెట్టాల ని డిమాండ్ చేశారు. ఎస్ జి టి ఉపాధ్యాయు ల సమస్యల ను, ప్రాథమిక పాఠశాల లను నిర్లక్ష్యం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న ఎస్ జి టి ఉపాధ్యాయు లందరు గమనిస్తున్నారు, ఎస్ ఎస్ సి స్పాట్ వాల్యూవేషన్ లో విధులు నిర్వహిశీచబోయే ఎస్ జి టి ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలి, 2008 డీఎస్సీ నందు కాంట్రాక్టు టీచర్స్ గా ఎస్ జి టి లు గా నియామకం అయినా ఎస్ జి టి ఉపాధ్యాయు లను 12 నెలల శాలరీ తో పాటు రెగ్యులర్ చేయాలి, ఎస్ జి టి ఉపాధ్యాయులు ఎల్



ఎఫ్ ఎల్ ప్రధానో పాధ్యాయుల సమస్యలు పరిష్కరించలేక పోతే మరి కొంత కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ జి టి ఉపాధ్యాయు లందరు చైతన్యం అయి ప్రభుత్వం పై తిరుగుబాటు చేసే సమయం మరేంతో దూరం లేదని అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను రోడ్డుపై వేయకుండా ఆటోల్లోనే వేయాలని పిలుపు

**- డంపింగ్‌కు తరలింపులో నిబంధనలు పాటించాలన్న డెప్యూటీ కమిషనర్**



జీడిమెట్ల, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 27వ రోజు సందర్భంగా జీడిమెట్ల సర్కిల్–55 పరిధిలో స్వచ్ఛతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాచ్ ఆటో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి, నగర పరిశుభ్రతను కాపాడే దిశగా కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో డెప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ మాట్లాడుతూ, ప్రజలు రోడ్డుపై చెత్త వేయకుండా ఆటోల్లోనే చెత్త వేయాలని అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్వాచ్ ఆటో సిబ్బందిపై ఉందన్నారు. చెత్త సేకరణ సమయంలో ఆటోల్లో తీసుకెళ్లే వ్యర్థాలను తప్పనిసరిగా టార్పాలిన్‌తో కప్పి డంపింగ్ యార్డుకు తరలించాలని స్పష్టం చేశారు. పరిశుభ్రమైన నగర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, ముఖ్యంగా స్వచ్ ఆటో సిబ్బంది తమ బాధ్యతలను క్రమబద్ధంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ (రాజెవీ) సాయి లిఖిత, జిలానీ పాషా (జవాన్) తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛత కోసం అధికారుల చొరవకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జీడిమెట్ల సర్కిల్‌లో నాలాల శుభ్రతకు జోరు

**- 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికకు ప్రజల మద్దతు**

**- 27వ రోజు కార్యక్రమంలో అయోధ్యా నగర్ ఓపెన్ నాలాలో పూడికతీత పనులు**

**- అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు కార్యక్రమం**

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల సర్కిల్ పరిధిలో అమలవుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 27వ రోజు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ప్రతిరోజు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా నాలాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా వార్డ్ నెంబర్ 286 పరిధిలోని కుత్బుల్లాపూర్ అయోధ్యా నగర్‌లో ఉన్న ఓపెన్ నాలాలో పూడికతీత పనులు చేపట్టారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, మట్టి



తొలగించడం ద్వారా వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్–55 డెప్యూటీ కమిషనర్ పాల్గొని పనులను పరిశీలించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, అధికారులు చేపడుతున్న చర్యలను ప్రజలు అభినందించారు. ప్రజా పాలన ప్రణాళిక ద్వారా ప్రాంతీయ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీకి అమరావతి రాజధాని చట్టబద్ధతకు స్వాగతిస్తున్నాం

**- తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలు తక్షణమే అమలు చేయాలి**

**- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 1 : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించడాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఈ సందర్బంగా ఏపీ ప్రజలకు ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలియజేశారు. అయితే, ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పున విభజన చట్టం 2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నాయని, వాటి అమలు విషయంలో కేంద్రం వివక్షపూరితంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా వంటి ముఖ్య ప్రాజెక్టులు ఇంకా ఆచరణకు నోచుకోలేదని, ఇవి తెలంగాణ అభివృద్ధికి కీలకమని ఆయన గుర్తుచేశారు. అలాగే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక



ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పిందని ఆరోపించారు. ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం సరైంది కాదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించిన పోచారం

**-ప్రభుత్వం ప్రకటించిన వరి మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించి రైతులు లబ్ది పొందాలి.......**

**-ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని దళారుల కు విక్రయించి మోసపోవద్దు పోచారం.......**

బాన్సువాడ ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర). వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి. బాన్సువాడ నియోజకవర్గ పరిధి లో బాన్సువాడ సొసైటీ పరిధి లోని కొల్లూరు గ్రామం లో, మైలారం సొసైటీ పరిధి లోని తిమ్మాపూర్ గ్రామం లో, వర్ని సొసైటీ పరిధిలోని ఎస్ ఎన్ పురం, పాత వర్ని గ్రామాల లో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఈరోజు ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, అనంతరం వర్ని మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనం, సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల కు భూమి పూజ చేసిన పోచారం ఈసందర్భం గా రైతులను ఉద్దేశించి పోచారం మాట్లాడుతూ. రైతులు పండించి న ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర తో కొనుగోలు చేస్తుంది. రైతులు తొందర పడి దళారుల ను ఆశ్రయించ కుండా కొనుగోలు కేంద్రాలకు తరలించి గిట్టుబాటు ధర పొందాలి. ప్రభుత్వ మద్దతు ధర , ఎా గ్రేడ్ క్వింటాలుకు రూ 2389/–, దీ గ్రేడ్ క్వింటాలుకు రూ 2369/–, దేశంలో తెలంగాణ రాష్ట్రం మాత్రమే రైతుల నుంచి పూర్తి గా ధాన్యం కొనుగోలు చేస్తుంది. రైస్ మిల్లర్లు రైతుల ను ఇబ్బందుల కు గురి చేయ కూడదు.

# కొండగట్టులో అపశృతి

**- కూలిన చలువ పందిరి, 15 మంది భక్తులకు గాయాలు**

మల్యాల, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర):



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో హనుమాన్ జయంతి ఉత్స వాల వేళ భారీ అపశృతి చోటు చేసు కుంది. స్వామి వారిని దర్శించు కునేందుకు భారీగా తరలివచ్చిన భక్తుల కోసం కేశఖండన శాల వద్ద ఏర్పాటు చేసిన భారీ చలువ పందిరి ఒక్కసారిగా కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో సుమా రు 15 మంది భక్తులు గాయపడగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలు స్తోంది. ప్రమాద సమయంలో పందిరి కింద భక్తులు కిక్కిరిసి ఉండటంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. గాయ పడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తర లిం చారు. నాసిరకం పనుల కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద ఉత్సవాలు జరుగుతున్న సమయంలో అధికారుల పర్యవేక్షణ లోపించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి




ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

కరీంనగర్ విజన్

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం | 02 ఏప్రిల్ 2026 | పేజీలు 8


## గ్రామ పంచాయతీలకు ..
# రూ.247.94 కోట్ల నిధులు !




**రవిందర్,**
**కరీంనగర్ బ్యూరో ఛీఫ్, ఎప్రిల్ 01, విజన్ ఆంధ్ర :**

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలోని గ్రామాలకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఆరు రాష్ట్రాలకు కేంద్రం రూ.1500 కోట్లకుపైగా గ్రాంట్లు రిలీజ్ చేసింది. ఇందులో తెలంగాణలోని పంచాయతీ రాజ్ సంస్థలకు రూ.247.94 కోట్ల అన్ టైడ్ గ్రాంట్స్ కేటాయించారు. ఈ నిధులు రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు ఉపయోగించనున్నారు. గ్రామాల్లో రోడ్లు, నీళ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం లాంటి మౌలిక సదుపా యాలు ఆ నిధులతో కల్పించనున్నారు. రాష్ట్రంలోని 12600 గ్రామ పంచాయతీలకు వీటిని వినియోగించనున్నారు.

**కేంద్రం కొత్త నిబంధన**

ఉద్యోగుల జీతాలకు కాకుండా పంచాయతీల్లో అభివృద్ధి పనులకు మాత్రమే ఈ నిధులు ఉపయోగించాలని కేంద్రం నిబంధన విధించింది. ఆ నిధులతో గ్రామాల్లో అభి వృద్ధి పనులు పరుగులు పెట్టనున్నాయి. గ్రాంట్ల విడుదలకు సంబంధించి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చి తొలి విడత గ్రాంట్స్‌ను ఇప్పుడు విడుదల చేసింది. ఈ గ్రాంట్స్‌ను గ్రామ సభ ఆమోదంతో ఖర్చు చేయా ల్సి ఉంటుంది. మురుగు కాల్వల మరమ్మత్తులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు, శ్మసాన వాటికల నిర్మాణం వంటి పనులకు ఉపయోగించ నున్నారు. సిబ్బంది జీతా లు, ఆఫీసుల ఖర్చులకు వీటిని ఉపయోగించకూ డదు. ఈ నిధులను కేంద్రం నేరుగా స్థానిక సంస్థల అకౌంట్లలో జమ చేయనుంది.

# సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి

**బుధవారం కలెక్టరేట్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దుల, వికలాంగుల ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.**



**జగిత్యాల బ్యూరో ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర):**

యాసంగి (రబీ)2025-2026 యొక్క వరిధాన్యం కొనుగోలు విషయములో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్స్ మరియు సంబంధిత శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యాసంగి (రబీ)2025-26 సీజన్ నందు దాదాపు 483000 మీం ల వరిధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అందు కొరకు ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను ఆధ్వర్యంలో -- 119 దొడ్డురకం, 17 సన్నరకం మొత్తం 136 కొనుగోలు కేంద్రాలు, ఐకెపి- 287 పిఎసిఎస్ -1 మొత్తం -- 435 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని

2

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# ధాన్యం కొనుగోలు కు సంసిద్ధం కావాలి

## అదనపు కలెక్టర్ బి.ఎస్ లత




జగిత్యాల ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): రానున్న ధాన్యం కొనుగోళ్లకు సహకార సంఘాలు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆదేశించారు. జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లు పై సహకార శాఖ ఆధ్వర్యం లో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. రైతులకు 48 గంటల లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సహకార ఆధ్వర్యం లో 300 పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. సదస్సు లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ జిల్లా రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో సంఘాల పాత్ర కీలకం అని అన్నారు. పౌర సరఫరాల శాఖ కేటాయించిన మిల్లు లకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమం లో సహకార శాఖ అధికారులు, సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

# ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## – నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు



**మెట్ పల్లి ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర):** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ దుర్గా మెస్ వద్ద కొండగట్టు పాదయాత్రకు వెళుతున్న హనుమాన్ దీక్ష భక్తులకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆంజనేయ స్వామి దీక్ష భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు గత పాతిక సంవత్సరాలుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకున్నామని వివరించారు. ప్రజలు ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, మర్రి నర్సయ్య, కొయ్యల లక్ష్మణ్, ధర్మేందర్, దోమకొండ రమేష్, గన్నారపు వేణు తదితరులు పాల్గొన్నారు

# సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..



తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని ఈ రబీ సీజన్లో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు రైస్ మిల్లర్ల ప్రతినిధులు మరియు ట్రాన్స్పోర్ట్ లు సమన్వయం చేసుకొని దాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రైస్ మిల్లర్లు రబీ సీజన్ కు అనుగుణంగా దాన్యం నిలువల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రైస్ మిల్లర్లలకు కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల పక్షాన నిలబడి రైతులకు మరింత మేలు చేసే ఉద్దేశంతో రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరించాలని సూచించారు. రైస్ మిల్లర్లు వివరించి అంశాలను తప్పనిసరిగా సంబంధిత శాఖ మంత్రి గారికి మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, అలాగే మన జిల్లాకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించడానికి అన్నివేలలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే రైస్ మిల్లర్ల సమస్యలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి నివేదించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈసారి ధాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున లారీ యాజమాన్యాలు అందుకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని, అలాగే రైస్ మిల్లర్లు ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారిని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారము ఇవ్వ వలసినదిగా తెలిపారు. ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా రైస్ మిల్లర్లు మరియు ట్రాన్స్పోర్ట్ పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో మన జిల్లాలో ధాన్యం కొనుగోలును విజయ వంతంగా పూర్తి చేశామని అదే విధంగా ఈ సీజన్ కూడా అధికారులందరు సమన్వయం చేసుకుంటూ వరి ధాన్యం కొనుగోళ్లను రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రానికి రాగానే నియమ నిబంధన ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సెంటర్లలో ఏమన్నా ఇబ్బందులు తలెత్తితే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి సెంటర్ వారిగా అధికారులందరూ ఎల్లవేళలా అందు బాటులో ఉండి దాన్యం కొనుగోలు సక్రమంగా జరిగే విధంగా చూడాలని కోరారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లాలో 435 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అందుకోసం సెంటర్ వారిగా ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు.కేటాయించిన అధికారులు, మండల స్థాయి అధికారులు పంచాయతీ సెక్రటరీలు మరియు జీపివోలు సంబంధిత కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ప్రతి సెంటర్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా చూడాలని రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి సమాచారం అందించాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు మరియు సమస్యలుంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేస్తూ రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు లేకుండా అందరూ సమన్వయం చేసుకొని విజయవంతగా రబీ సీజన్ కొనుగోళ్లు పూర్తిచేయాలని తెలిపారు. సంబంధిత జిల్లా శాఖ అధికారుల నుంచి ధాన్యం కొనుగోలు సంబంధించిన శాఖ వారి ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైస్ మిల్లర్ల ట్రాన్స్పోర్టర్ల నుండి రబీ సీజన్ ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత, జిల్లా గ్రంథాలమరియు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిది, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఆది శ్రీనివాస్



మేడిపల్లి/భీమారం, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలలో పర్యటించారు. అనంతరం ఆయన కట్లకుంట, మన్నెగూడెం గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిది, కళ్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడిపల్లి మండల పరిధిలో 28 కళ్యాణ లక్ష్మి చెక్కులను, 23 లక్షల 73 వేల రూపాయలు విలువ గల 67 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అలాగే భీమారం మండల పరిధిలో 16 లక్షల 55 వేల విలువ గల 49 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, 17 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# అయ్యప్ప అలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

-అయ్యప్ప స్వామికీ పంచామృత అభిషేకాలు
- అలయం లో ప్రదక్షిణ లు చేసిన భక్తులు





**మెట్ పల్లి ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర):**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయం లో ఉదయం నుండి భక్తులు 18,51,108 వారి నచ్చినట్లు ప్రదక్షిణ లు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామి కీ ప్రత్యేక పుజలు నిర్వ హించారు. అనతరం అలయకమిటీ అధ్వ ర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, చకరభిషేకం నిర్వహించి ,అష్టోతర, నిత్యహారతులు, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాధ వితరణ చేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ, అయ్యప్ప స్వామి దీక్ష పరులు,భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో బ్లాక్ డే నిర్వహణ

# కార్మికుల సమస్యలపై నిరసన

**ముస్తాబాద్, విజన్ ఆంధ్ర,**




రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు అనుబంధ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం బ్లాక్ డే నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన కార్మిక చట్టాలు కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని తెలిపారు. 12వ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక ఈ నెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి, అనంతరం "చలో హైదరాబాద్" కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం వల్ల కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని వెంటనే నిలిపి వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్ల ప్రవీణ్, సులూరు సత్తయ్య, చినుగురు దేవయ్య, చినుగురు అంజయ్య, సంజీవ్, నరేష్, రాజేందర్, శంకర్, లోకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రుద్రంగిలో కోతుల బీభత్సం..

- ఇళ్లలోకి చొరబడి వస్తువులు ధ్వంసం
- భయాందోళనలో గ్రామస్తులు...
- రోడ్లపైకి రావడంతో ప్రమాదాలకుగురవుతున్న వాహనదారులు





రుద్రంగి, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర):

మండల కేంద్రంలో కోతులు బీభత్సం సృష్టిస్తున్నాయి.గ్రామంలోని పలు కాలనీలో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి.ఇంటి పై కప్పులపై ఎక్కి తిరుగుతూ పలు ఇళ్లలోకి చొరబడి ఇంటి సామాగ్రిని ధ్వంసం చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంట గదిలో ఉన్న పదార్థాలను చదర గొట్టడంతో పాటు ఇళ్లపై ఉన్న రేకులు, పెంకులను లాగి చేల్ల చెదురు చేస్తున్నాయని తెలిపారు. దీంతో ఇళ్లకు నష్టం వాటిల్లడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పేర్కొంటున్నారు. కోతుల కారణంగా చిన్నపిల్లలు, మహిళలు బయటకు వెళ్లేందుకు కూడా భయపడుతున్న పరిస్థితి, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో కోతులు గుంపులుగా వచ్చి ఇండ్లపై రోడ్లపై తిరుగుతూ ఉండడంతో ప్రజలు తలుపులు మూసుకుని ఉండాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా ఉదయం సమయంలో రోడ్లపైకి ఎక్కువ సంఖ్యలో కోతులు రావడంతో వాహనదారులు, గ్రామస్తులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకొని కోతుల బెడద నుంచి గ్రామన్ని రక్షించాలని గ్రామ సర్పంచ్ మరియు నూతన పాలకవర్గాన్ని ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే కోతులను పట్టుకొని అడవుల్లోకి తరలించేల చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గ్రామ సర్పంచును విజ్ఞప్తి చేస్తున్నారు





# జీపీ, మహిళా సంఘ భవనాలకు భూమిపూజ

మల్యాల, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర):
చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మల్యాల మండలం ఓబులపూర్ గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవ నానికి మరియు మహిళా సమాఖ్య మహిళా సంఘ భవన నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ మరియు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామస్తులకు మెరుగైన పాలన అందించేందుకు, అత్యాధునిక వసతులతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తుందని, మహిళలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఆర్థికంగా ఎదిగేందుకు ప్రణాళికలు రచించుకోవడానికి ఈ భవనం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొ న్నారు.నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ గడువులోగా భవనాలను పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, గ్రామ కమిటీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# హిందూ సమ్మేళనం”

## ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి.



**కరీంనగర్(విజన్ ఆంధ్ర) మార్చ్ 01.**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్దిఉత్సవాల్లోభాగంగాహిందూ సమాజాన్ని ఏకం చేసే బృహత్తర ప్రయత్నం జరుగుతుందని, ఆ దిశలో దేశవ్యాప్తంగా “ హిందూ సమ్మేళనం” కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ జి తెలిపారు. కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో హిందూ సమ్మేళనాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా అనేక ప్రోగ్రాం లు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ముఖ్యంగా విజయదశమి ఉత్సవం, పంచ పరివర్తన్ తో ప్రతి కుటుంబాన్ని కలిసే మహత్తర కార్యక్రమం సక్సెస్ ఫుల్ గా పూర్తయిందన్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడానికి స్వయం సేవకులు తగిన కృషి చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలు, బస్తీలు, గ్రామీణ ప్రాంతాలను కలుపుకొని హిందూ సమ్మేళనాలను నిర్వహించాలన్నారు. ప్రధానంగా , హిందూ సమ్మేళన నిర్వహణ కోసం ఖండ, ఉపఖండ వారీగా సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని నిర్వహణకమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సమాజంలోని వివిధ వర్గాలను ఏక తాటిపై తీసుకువచ్చి, హిందువుల ఐక్యతను చాటి చెప్పే దిశలో హిందూ సమ్మేళనాలు ఉంటాయన్నారు. ఈ సమ్మేళనాల్లో సాధారణంగా ప్రముఖ మేధావులు, సామాజిక నాయకులు, స్వామీజీల ప్రసంగాలు , సాంస్కృతిక కార్యక్రమాలు ఉండే విధంగా చూడాలని, హిందూ సమ్మేళనాలను విజయవంతం చేయడానికి తగిన కార్యాచరణతో ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ ,జిల్లా సంఘచాలకులు దుర్శెట్టి నిరంజనా చారి , జిల్లా సహ సంఘచాలకులు ఎలగందుల సత్యనారాయణ , నగర సంఘచాలకులు హనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి , పలువురు స్వయం సేవకులు పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్



**కొత్తపల్లి ఏప్రిల్ 01 విజన్ ఆంధ్ర :**

కరీంనగర్ 19వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ గుణ డ్రై ఫ్రూట్స్ ఆర్గానిక్ షాప్ ను స్థానిక డివిజన్ కార్పొరేటర్ సుధగోని మాధవి-కృష్ణ గౌడ్ లు ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన కార్పొరేటర్ దంపతులను షాప్ నిర్వాహకులు శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. డివిజన్ లో కొత్త తరహా ఆలోచనతో డ్రై ఫ్రూట్స్ ఆర్గానిక్ వస్తువులు ఒకే చోట అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నాణ్యతతో పాటు సరసమైన ధరలకు డివిజన్ ప్రజలకు అందించాలని షాప్ నిర్వాహకులకు కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు శ్రీనివాస్ సయ్యద్ మజీద్, నేరెళ్ల అజయ్, గొల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి నేతృత్వం వహించారు. మండలంలోని బాధిత కుటుంబాలకు సీఎం సహాయ నిధి కింద సుమారు 40 చెక్కుల ద్వారా రూ.24 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటు ంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల సంక్షే మానికి కట్టుబడి ఉంటుందని, ఇలాంటి సహాయ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల రాజు, ఉపసర్పంచ్ తాళ్ల విజయ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మాదాపూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**విజన్ ఆంధ్ర, మానకొండూర్ ఏప్రిల్ 01**
: గన్నేరువరం మండలం మాదాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. రైతులు పండించిన మొక్కజొన్నలకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో రైతులకు మేలు జరుగుతుందన పేర్కొన్నారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు నేరుగా కేంద్రాలకు పంటను తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ ప్రతినిధి పులి కృష్ణ, నాయకులు చింతల శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, బుర్ర మల్లేష్ గౌడ్, మల్లికార్జున్, వేణు, వెంకట్ రెడ్డి, తిరుపతి, అంజిరెడ్డి, కటకం తిరుపతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరు

మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామంలో నేలవేణి జ్యోతి--రవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.వి. రాజేశ్వరి, కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు రొంటాల లక్ష్మారెడ్డి, అశోక్

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# వేములవాడ మున్సిపల్ లో బడ్జెట్ సమావేశం

## హాజరైన జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్

వేములవాడ టౌన్,(విజన్ ఆంధ్ర)




వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠ ధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదే శించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వ హించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

### అక్రమ ఇసుక రవాణాపై

# పోలీసుల ఉక్కుపాదం

## -ట్రాక్టర్లు సీజ్ నిందితులకు బైండోవర్

**మానకొండూరు,విజన్ ఆంధ్ర,**




అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ రూరల్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో చేగుర్తి గ్రామానికి చెందిన భూతం వెంకటేష్, సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాస్ తమ యజమాని కాజా తాజోద్దీన్ ఆదేశాల మేరకు మానేరు వాగు నుంచి ఇసుకను దొంగలించి ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.బొమ్మకల్ గ్రామంలోని లారీ అసోసియేషన్ వద్ద వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అనంతరం నిందితులను కోర్టుకు పంపించడంతో పాటు ఎమ్మార్వో ఎదుట హాజరు పరిచి లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేశారు.ఇకపై అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడితే సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని, వాహనాలను వేలం వేయడానికి కోర్టు లేదా రెవెన్యూ అధికారులకు అప్పగిస్తామని పోలీసులు హెచ్చరించారు.ఇదే సమయంలో గోపాల్పూర్ గ్రామానికి చెందిన దాడి శ్రీనివాస్, దాడి శంకరయ్య, దాడి మల్లయ్య భూవివాదాల నేపథ్యంలో తరచూ గొడవలకు దిగుతున్నట్లు గుర్తించి, శాంతిభద్రతల దృష్ట్యా వారిని కూడా ఎమ్మార్వో ఎదుట హాజరు పరిచి లక్షరూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేశారు. ఈ వివరాలను కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు

# బీరప్ప స్వామి కామరావతి కళ్యాణం

వేములవాడ టౌన్ ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర)



వేములవాడ పట్టణ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో జరిగిన శ్రీ మహంకాళి, బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు..

ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వారు మాట్లాడుతూ దేవాలయాల్లో జరిగే ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడులు, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో, ధ్యానం, భక్తి, ఆధ్యాత్మిక ఆలోచనలు మనసుకు నెమ్మదిని, ఆత్మకు ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా భక్తి భావనతో పాటు సామాజిక సమగ్రత కూడా బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రేజిరెంట్ సంగ స్వామి మరియు నాయకులు కార్యకర్తలు పాలుగోన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# కీడు సోకిందని కీడు వంటలకు వెళ్ళిన గ్రామస్తులు

**జమ్మికుంట. (ఏప్రిల్ 01)విజన్ ఆంధ్ర**

గ్రామానికి కీడు సోకిందని తెల్లవారుజామునే గ్రామస్తులంతా ఇంటికి తాళాలు వేసి కీడు వంటలకు వెళ్లిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోచోటుచేసుకుంది.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు గత రెండు మూడు నెలల నుండి వరస మరణాలు సంభవించడంతో గ్రామానికి కీడు సోకిందని పూజారి వద్దకు వెళ్లి సంప్రదించగా కీడువంటలకు వెళ్లాలని సూచించాడు. దీంతో గ్రామంలో ఒక్కరోజు ముందే డప్పు చాటింపు చేస్తూ కీడు వంటలకు వెళ్లవలసిందిగా తెలపడంతో బుధవారం తెల్లవారుజామునే గ్రామస్తులంతా కీడు వంటలకు వెళ్లి అక్కడే వంటలు వండుకొని భోజనాలు చేసి సాయంత్రం వేళ ఇంటికి చేరుకున్నారు. గతంలో ఇదే మాదిరిగా జరిగితే గ్రామాన్ని వదిలి కీడు వంటలకు వెళ్ళామని అప్పుడు



మరణాలు ఆగిపోయాయని గ్రామస్తులు తెలిపారు. శాస్త్ర సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో గ్రామాలలో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించినప్పటికీ ఇంకా గ్రామస్తులు పాత సాంప్రదాయాలనే పాత పద్ధతులనే పాటించడం విడ్డూరంగా ఉందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# డంపింగ్ యార్డ్ ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు సంఘీభావం



విజన్ ఆంధ్ర హుజురాబాద్, (ఏప్రిల్ 1) హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. జె ఏ సి ఆధ్వర్యంలో పదిరోజులుగా జరుగుతున్న ఆందోళనలు, దీక్షలకు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సంఘీభావం ప్రకటించారు. బుధవారం అయన స్థానిక జె ఏ సి నేతలతో మాట్లాడారు. డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని విరమించుకుంటున్నట్లుగా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అయన డిమాండ్ చేసారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే..వాతావరణ కాలుష్యం ఈ ప్రాంతంలో పెరిగే అవకాశం ఉందని, ఇతర మున్సిపాలిటీల నుండి ఇక్కడికి చెత్తను తరలిస్తారని తద్వారా మానవాళికి, పశుపక్ష్యాదులకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉందని అయన ఆందోళన వ్యక్తం చేసారు. ఒకసారి డంపింగ్ యార్డ్ అండ్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం జరిగితే.. దానినుండి వెలువడే కాలుష్యం ఆపడం కష్టమని అన్నారు. ప్రతిరోజూ ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వాహనాలు చెత్తను ఇక్కడకు తీసుకువస్తామని, తద్వారా దుమ్ము, ధూళి అధికమవుతుందని, రైతుల భూముల ధరలు పడిపోతాయని, పిల్లలకు, మహిళలకు, శిశువులకు, వృద్దులకు ప్రాణహాని ఉంటుందని అయన అన్నారు. గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాను కూడా జె ఏ సి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షల్లో భాగంగా ఒకరోజు దీక్షలో త్వరలోనే పాల్గొంటానని అయన వివరించారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన మాజీ ఏమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర )

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడిన జీవన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు మన జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా ఉంది అకాల వర్షంతో జగిత్యాల నియోజకవర్గంతో పాటు మీ దగ్గర నెరేళ్ల గ్రామంలో అధికంగా రైతులు నష్ట పోయారు మీరు మీ జన్మదిన కానుకగా రైతులు ఎవరు అధైర్యాపడొద్దు అని ప్రకటన చేసి కలెక్టర్ గారితో నివేదిక తెప్పించుకొని ప్రభుత్వ పరంగా ప్రకటన చేయాలని కోరారు.పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతోని ఈదురు గాలులు పంట పూర్తిగా నేలకొరిగిపోవడంతో రైతు పరిస్థితి దీనంగా మారడం దురదృష్టకరం మొక్కజొన్న పంట కానీ నువ్వులు కూరగాయల పంటలు కానీ మామిడి తోట కూడా మొత్తం రాలిపోయింది పంటల బీమా పథకం అమలు చేయబడి ఉన్నా కానీ కొంత రైతుకు ఊరట కలుగుతుండే పంటల బీమా పథకం గురించి ఎప్పుడు చెప్తూ ఉంటాం కానీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు పంటల బీమా పథకం అమలు ఉండి ఉంటే మనకు కనీసం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా నైనా పరిహారం అందుతుండే పంటల బీమా పథకం అమలు లేదు ప్రభుత్వ పరంగా ఏ విధమైన సహాయం అందిస్తలేదు రాష్ట్ర ప్రభుత్వం రైతును ఆదుకోగలిగినపుడు మాత్రమే గ్రామీణ ప్రాంతం రైతాంగం పై ఆధారపడి ఉన్న రైతు కూలీలకు ఉపాధి కలిగించిన వాళ్ళం అవుతాం

పంటల పెట్టుబడి రైతు భరోసా రైతుకు కల్పింపచేయటంలో ప్రభుత్వం సరైన సమయంలో స్పందన లేకపోవడం ఎకరాకు 6000 రూపాయలు ఇస్తామని అమలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు గమనిస్తున్నాం రైతు ప్రత్యేక 20,000 నుండి 30,000 వేల పెట్టుబడి పెట్టారుమొక్కజొన్న ఎకరా 40 క్వింటాళు వచ్చే అవకాశం ఉంది పంటల మద్దతు ధరకు సంబంధించి మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత రెండు వారాలు నుండి రైతాంగం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కానీ ప్రభుత్వం మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొనడం కానీ ఇంతవరకు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయలేదు అని వాపోయారు.మార్కెట్లో మొక్కజొన్న క్వింటాల్కు 1800 1900 ఎక్కువ రావడం లేదు ప్రతి క్వింటాల్కు 500 రూపాయలు రైతు నష్టపోయే పరిస్థితి మనం గమనిస్తున్నాంఎకరా 1500 రూపాయలు రైతు నష్టపోతున్నారు. అన్నారు.ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు ప్రతి సంవత్సరం చేస్తున్నాం క్యాలెండర్ కు అనుగుణంగా మొక్కజొన్న పంట చేతుకస్తదో ఆరంభం నుండే కొనుగోలు కేంద్రాలు సేకరణ ఆరంభిస్తే రైతుకు రక్షణ లభిస్తుంది లేదంటే దళారులకు లాభం అవుతుంది ప్రకృతి వైపరీత్యాల ద్వారా జరిగిన పంట నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి ఇంతవరకు ప్రభుత్వం ఎక్కడ సర్వేలు చేసినట్టు కూడా కనబడడం లేదు గౌరవ జిల్లా కలెక్టర్ జరిగిన నష్టపరిహారాన్ని అంచనా వేసి నివేదించి కనీసం ఎకరా 20,000 అయినా పరిహారం కల్పిస్తేనే కానీ రైతుకు ఊరట లభించదు అన్న అన్నారు

పంటల మద్దతు ధర కల్పింప చేయడం ప్రభుత్వం బాధ్యత కాబట్టి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు జగిత్యాల జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా ఉన్నది. గ్రామసభలలో ప్రధానంగా రైతాంగ సమస్యలు నష్టపోయిన పంట అంచనా సేకరణ చేయండి ప్రభుత్వానికి నివేదిక చేయండి రైతును ఆదుకునే ప్రయత్నం చేయడం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు





తక్షణమే ఆరంభజేస్తే రైతులకు ఆత్మస్థైర్యం కలుగుతుంది అన్నారు శాసనసభ సమావేశాలలో ముఖ్యమంత్రి గారు ప్రకటన చేస్తే ఆరంభిస్తారు అని భవించాం రైతు భరోసా కి సంబంధించి వాస్తవంగా డిసెంబర్ జనవరిలో పెట్టుబడి అందింపజేయాలి ఏప్రిల్ కు వచ్చిన ఎకర 6000 అంటున్నారు కానీ పంట చేతికి వచ్చే సమయానికి పెట్టుబడి సహాయం అందడం లేదు రైతు పెట్టుబడి సహాయం కోల్పోతున్నారు వస్తద రాదా తెలుస్తలేదు

**-రైతు భరోసా ఆంక్షలు లేకుండా అందించాలి**

ఇప్పటికే 2 పంటలు పొయాయి రైతు భరోసా ఈ రబ్బీకి ఇస్తున్నార రాబోయే ఖరీఫ్ కు ఇస్తున్నార అని అనుమానం వస్తుంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ ప్రయోజనం పథకం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే విధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తాం ఇది కుటుంబ యజమానికి మాత్రమే ఇస్తాం అని అన్నారు ప్రస్తుతం అమల్లో ఉన్న రైతు బీమా పట్టా పాస్ బుక్ ఉన్న అందరికీ వర్తిస్తుంది ఒక వేల కుటుంబంలో ఇద్దరికి పట్టాదారు పాస్ బుక్ ఉంటే ఇద్దరికి వచ్చింది ఇప్పుడు కుటుంబ యజమాని అంటే మరొకరి పరిస్థితి ఏంటి అని అనుమానం నెలకొంది పట్టాదార్ పాస్ బుక్ కలిగిన ఉన్న రైతాంగం అందరికీ గతంలో లాగా రైతు బీమా అందింప చేయడం జరిగిందో వీల్లను కొనసాగిస్తూ అదనంగా పట్టాదార్ పాస్ బుక్ లేనటువంటి రైతు కులీలకు ఇతర భూమి లేని రైతులు కలిగి ఉన్నారు వారికి ఈ ప్రయోజనం కల్పించండి

ఇదంతా సమగ్ర ఇందిరమ్మ ప్రయోజన పథకం అని ముఖ్యమంత్రి పేర్కొనడం గమనించాను సమగ్ర అనే వరకు మిగితా వారు ఉందర అని అనుమానం వస్తుంది దాని పైన క్లారిటీ ఇవ్వాలి పట్టాదారు పాస్ బుక్ ఉన్న వారికి రైతు భరోసా అమలు చేస్తూ ఇందిరమ్మ ప్రయోజన పథకం అమలు చేయాలి

ప్రభుత్వం ఈ పంట నష్టం అంచనా వేసి ఎకరా కనీసం 20,000 వేల రూపాయలు నష్టపరిహారం అందింపజేయాలి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కూడా ఆరంభింప చేసి తక్షణమే మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి వరి పంట కూడా చేతికి వచ్చే అవకాశం ఉన్నది ధాన్యం సేకరణ కేంద్రాలు కూడా గతంలో ఏ విధంగా కొనుగోలు సెంటర్స్ నిర్వహింప చేయడం జరిగిందో అలాగే ఆరంభింప చేసేలా చర్యలు చేపట్టాలి. అన్నారు

## మడిపల్లి గ్రామంలో చోరీకి యత్నం.



**జమ్మికుంట. (ఏప్రిల్ 01)విజన్ ఆంధ్ర**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో మంచినీరు అడిగి మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసు దొంగలించడానికి ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రయత్నించాడు.మండలంలోని మడిపల్లి శాంతినగర్ గ్రామాల మధ్యన ఓ మహిళ తన పంట పొలానికి నీళ్లు కడుతుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి మంచినీళ్లు కావాలని దగ్గరకు వచ్చి తన మెడలో ఉన్న పుస్తెల తాడు దొంగలించేందుకు ప్రయత్నించగా ఆ మహిళ గట్టిగా కేకలు వేసింది. దీంతో స్థానికంగా ఉన్న ప్రజలు ఆ వ్యక్తిని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఆ వ్యక్తి దగ్గర ఉన్న సంచిలో ఒక వాటర్ బాటిల్ తో పాటు కత్తెర దొరకడంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. మధ్యాహ్న సమయంలోనే ఓ గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసేందుకు ప్రయత్నించగా ఆ గ్రామంలో పొలం పనులకు వెళ్లే మహిళలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలీసులు సైతం ఒంటరిగా ఉండే మహిళలు విలువైన ఆభరణాలు ధరించకుండా అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు కనబడుటైతే తమకు సమాచారం అందించాలని సిఐ రామకృష్ణ గౌడ్ పేర్కొన్నారు.

## ముస్తాబాద్‌లో బ్లాక్ డే నిర్వహణ

### కార్మికుల సమస్యలపై నిరసన



**ముస్తాబాద్, విజన్ ఆంధ్ర,**

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిఐటియు (జxుఖ) అనుబంధ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో బుధవారం బ్లాక్ డే నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన కార్మిక చట్టాలు కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చడం వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని తెలిపారు. 12వ జీవోను సవరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక ఈ నెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి, అనంతరం "చలో హైదరాబాద్" కార్యక్రమంలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించడం వల్ల కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్ల ప్రవీణ్, సులూరు సత్తయ్య, చినుగురు దేవయ్య, చినుగురు అంజయ్య, సంజీవ్, నరేష్, రాజేందర్, శంకర్, లోకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం,ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర)



ముత్తారం మండలం కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద బుధవారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వ హించారు. ముత్తారం ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో వాహనాల పత్రాలను పరిశీలించి,ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, ఓటీపీలు,బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు.సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అలాగే వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంతోష్ భార్గవ్,కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి,సుమంత్ రెడ్డి పాల్గొన్నారు

## జర్నలిస్టులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**వేములవాడ ఆర్ సి**
**ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)**





జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవ స్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరుకాపు భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం విచారకరమని, తెలంగాణ ఉద్యమంలో విరోచిత పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఈ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర వివక్ష చూపుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇండ్లు ఇండ్లస్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్ వంటి డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడితాడు బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుక రవి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వేములవాడ కన్వీనర్ బిక్షపతి, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### వేములవాడ కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్ప బిక్షపతి పోటీ పడగా జరిగిన రహస్య బ్యాలెట్ ఓటింగ్ లో అధ్యక్షునిగా బొప్ప బిక్షపతి (ప్రజా జ్యోతి) గెలుపొందారు. కార్యదర్శిగా గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ), ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, కోశాధికారిగా సాహెద్ పాషా, జాయింట్ సెక్రెటరీలుగా ఏం సంజీవ్, చింతల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజా, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, ఎన్నికైన వేములవాడ కమిటీ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు

## 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని రద్దు చేయాలని మున్సిపల్ కార్మికుల నిరసన



**హుజురాబాద్(ఏప్రిల్ 01),విజన్ ఆంధ్ర,**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ అవరణములో అటెండెన్స్ పాయింట్ వద్ద కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించిన పిలుపు మేరకు కార్మిక వ్యతిరేక వినాశకర లేబర్ కోతులు రద్దు చేయాలని సవరణ బిల్లు 2021 తీసుకోవాలని నాలుగు లేబర్ కోడ్లను అమలును నిరూపిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని మున్సిపల్ కార్మికులు అటెండెన్స్ పాయింట్ వద్ద నిరసన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎండి అజ్జు ప్రధాన కార్యదర్శి బోరగల కుమార్ (రాజు)ఉపాధ్యక్షులు రసపెల్లి సరోజనా,రాశపెల్లి క్రంతి కుమార్, అన్నపూర్ణ ,కోశాధికారి రామగిరి సులోచన, సహాయ కార్యదర్శి రొంటాల రాజేశ్వరి, కొలుగురి కుమార్ సోషల్ మీడియా ఇన్చార్జి సతీష్ ప్రచార కార్యదర్శి జెల్ల రాజేష్ సభ్యులు రెంటాల భాగ్య, మహేష్, బండ స్వామి, వినోద, బొరగాల బొండయ్య, సుశీల మరియు కార్మికులు పాల్గొన్నారు

## జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా

### - డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళనలు

డంపింగ్ యార్డ్ ఏర్పాటును వెంటనే రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. పర్యావరణానికి ముప్పు తలెత్తుతుందని, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని గౌరవించాలని కోరారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ప్రైవేట్ పాఠశాలల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని నినాదాలు చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల గాలి, నీటి కాలుష్యం పెరుగుతుందని అన్నారు. అనారోగ్య సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ధర్నా కారణంగా అంబేద్కర్ కూడలి పరిసర ప్రాంతాల్లో గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని విద్యార్థులు డిమాండ్ చేశారు



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# నేడే హనుమాన్ జయంతి



**--హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి**
**--వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు**

**జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర )**
జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న అలయంలో మార్చ్ 31 నుండి ఏప్రిల్ 02 వరకు మూడు రోజుల పాటు జరిగే హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు కొండగట్టు ముస్తా బయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ అంజనారెడ్డి తెలిపారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు భక్తులకు తాగు నీటి సౌక ర్యం, మరుగుదొడ్ల నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు దిగువ కొండగట్టులో ఏర్పాటు చేసిన స్వాగత తోరణం చేశారు. ఎండ తీవ్రత దృశ్య ఆలయ పరిసరాల్లో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం స్వామివారి ప్రసాదమైన లడ్డు నాలుగు లక్షల సిద్ధంగా ఉందన్నారు. హనుమాన్ దీక్షాపరులు పెద్ద ఎత్తున కొండగట్టుకు వస్తారు కావున మాల విరమణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. వాహనాల అత్యధికంగా ఉండడంతో కొండగట్టు నుండి జేఎన్టీయూ వరకు పది చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మాల విరమణకు అర్చకులను, తలనీలాలకు కొండగట్టుకు తరలి వస్తున్న దీక్షపరులు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు మూడు రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాల్లో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సీఐ నీలం రవి తెలిపారు. ఐదుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 80 మంది ఎస్ఐలతో పాటు 1000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.



## వైభవంగా ప్రారంభమైన చిన్న జయంతి ఉత్సవాలు

**మల్యాల, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర):**
జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల తొలిరోజే భక్తులు భారీగా తరలిరావడంతో అంజన్న క్షేత్రం భక్తజన సంద్రమైంది. స్వామివారిని దర్శించు కునేందుకు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు తెల్లవారుజామున 3 గంటల నుంచే క్యూలైన్లలో వేచి ఉన్నారు. ముఖ్యంగా దీక్షా పరుల మాల విరమణ కార్యక్రమం ఉండటంతో క్షేత్రమంతా కాషాయ వర్ణంతో నిండిపోయింది. ప్రసాదాల విక్రయ కేంద్రాలు మరియు తలనీలాల వద్ద భక్తుల రద్దీ నిరంతరాయంగా కొనసాగింది. బుధవారం ఒక్కరోజే ఊహించని రీతిలో భక్తజనం తరలిరావడంతో, ప్రధాన రోజైన గురువారం నాడు రద్దీ మరింత రెట్టింపు అయ్యే అవకాశం ఉందని ఆలయ అధికారులు భావిస్తున్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా ఈవో మరియు ఆలయ అధికారులు పోలీస్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, మజ్జిగ సరఫరా చేసేలా చర్యలు తీసుకున్నారు. తోపు లాటలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేలా చలువ పందిళ్లు, ప్రత్యేక షెడ్లను సిద్ధం చేశారు. గురువారం స్వామివారి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు



## బీరప్ప పట్నాలలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి

**- పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**వేములవాడ, ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ):**
శాత్రజ్ పల్లి బీరప్ప పట్నాలలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమకులస్తులఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప పట్నాలు అద్భుతంగా నిర్వహిస్తున్న కులస్తులందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు వారి కుల దైవం ఆశీర్వాదంతో పాడిపంటలు వర్షాలు సకాలంలో కురిసేలా దీవించి అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నామని అన్నారు వారి వెంట కురుమ సంఘం సభ్యులు మేకల చిన్నయ, శ్రీనివాస్ రఘుపతి, గుడిసె మనోజ్, వినోద్ మహేందర్, బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు, మహంకాళి శ్రీను, రేగుల రాజకుమార్,జవ్వాజి రాజశేఖర్, బిల్లా కృష్ణ, యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ) :**



వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏదురుగ తదితరులు పాల్గొన్నారు

## డంపింగ్ యార్డ్ ను తరలించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

**- బీఎస్పీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్**

**హుజురాబాద్ ( ఏప్రిల్ 01)విజన్ ఆంధ్ర**

హుజురాబాద్ నియోజకవర్గం లోని సిర్సపల్లి గ్రామ శివారులో 25 ఎకరాలలో గత ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయగా అఖిలపక్షం ఆధ్వర్యంలో అట్టి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్న తరుణంలో బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు కోరగా బుధవారం డంపింగ్ యార్డ్ ప్రాంతానికి వెళ్లి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ ..డంపింగ్ యార్డ్ నుండి విడుదల అయ్యే విషవాయువుల వల్ల పరిసర గ్రామాల ప్రజలకే కాకుండా పంటలకువన్యప్రాణులకుముప్పు వాటిల్లుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి తక్షణమే అట్టి డంపింగ్ యార్డ్ ను మరోచోటికి మార్చి



పరిసర ప్రాంత ప్రజల జీవితాలను కాపాడాలని కోరారు. లేనిచో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, బి.ఎస్.పి ఎమ్మెల్యే ఎంపీ కంటెస్టెంట్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, అసెంబ్లీ కార్యదర్శి గరిక చంద్రయ్య, హుజురాబాద్ మండల ఇంచార్జ్ రామ్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు కండె తిరుపతి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, మామిండ్ల మల్లయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్, శనిగరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ 9
గురువారం, 02.04. 2026
ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY



## కళ్యాణ మహోత్సవాలలో పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి

**వేములవాడ, ఏప్రిల్ 01 ( విజన్ ఆంధ్ర ):**

వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో జరిగిన శ్రీ అలివేలు మంగ- పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవంలో ప్రముఖ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాత్రాజుపల్లి లో జరిగిన బీరప్ప స్వామి-కమరావతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ చైర్మన్ నేరెళ్ల రాజయ్య,గోస్కుల రవి పొన్నం మహేష్ గౌడ్,నరేడ్ల రాఘవరెడ్డి,వెల్మ బాల్రెడ్డి,సుమన్, యామ తిరుపతి ,లచ్చిరెడ్డి , సత్యనారాయణ రెడ్డి,భూమ్ రెడ్డి,సురేందర్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, పోరెడ్డి రవీందర్ రెడ్డి,కురుమ యాదవ సంఘం అధ్యక్షులు మేకల రవి, మేకల శ్రీనివాస్, రేగుల రాజేశం ,సతీష్ రెడ్డి ,సాయి గౌడ్ ,అనిల్ రెడ్డి ,వెంకటేష్, మేకల ఎల్లారెడ్డి, ఎగుర్ల కనకయ్య, మేకల బీరయ్య, పెద్దల ఎల్లయ్య, జోకే మల్లేశం, మేకల మనోహర్, మొగుళ్ల రమేష్, మేకల తిరుపతి, మేకల మధు, చిగుర్ల రాజు, పుల్ల మధు తదితరులుపాల్గొన్నారు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్పర్సన్ జ్యోతి



**జగిత్యాల ఆర్ సి ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 1:**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధుల సంరక్షణకు చట్టబద్ధమైన భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబుదారీతనం, పర్యవేక్షణ చట్టం--2026' బిల్లును రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం సంక్షేమ దిశలో కీలక ముందడుగని ఆమె పేర్కొన్నారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు వయోవృద్ధులకు ఆర్థిక, సామాజిక భరోసా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. మంత్రి ప్రజా సంక్షేమంపై స్పష్టమైన దృష్టితో, వేగవంతమై...

## హనుమాన్ మాలదారులకు భిక్ష



**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో బుధవారం రోజున ఎరవెల్లి రాణి భీమ్ రావు గృహంలో హనుమాన్ మాలదారులకు భిక్ష కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు భజనలు, హనుమాన్ దండకాలు, కీర్తనలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. గ్రామంలో భక్తి ఉత్సాహం నెలకొని, భజనలతో ఆ ప్రాంతం మార్మోగింది.పూజల అనంతరం హనుమాన్ మాలదారులకు భిక్ష అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నదానం, సేవా భావం ప్రతిఫలించిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల దారులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెరుక సంఘం నూతన యూత్ అధ్యక్షులు గా మీస



**జగిత్యాల ఆర్ సి (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 01**

జగిత్యాల జిల్లా పెరికా సంఘం అధ్యక్షుడు బొడ్డు బుచ్చన్న కార్యవర్గ సభ్యులు నూతన జిల్లా యూత్ అధ్యక్షులు ను నియమిస్తూ . యూత్ అధ్యక్షులు కుల అభ్యుదయ నికి పాలడాలని కోరారు. వేణుగోపాల్ మాటడుతూ నా నియామకానికి సహకరించిన వారదరికి కృతజ్ఞతలుతెలియజేసారు.



## పేదల సంక్షేమమే లక్ష్యం

### డా. కవ్వంపల్లి సత్యనారాయణ

**విజన్ అంధ్ర,మానకొండూరు ఏప్రిల్ 1 :**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమానికే కట్టుబడి పనిచేస్తోందని మాన కొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఎల్ఎండి కాల నీలోని ప్రజాభవన్లో బుధవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా బలంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ పథకాల ద్వారా రూ. 1,16,000 సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ ప్రయోజనం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.పేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ పథకాలు వారికి గొప్ప ఊరటనిస్తున్నాయని అన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బందారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళు గృహ ప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ముత్తారం,ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర)**

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామనికి చెందిన తాళ్లపల్లి సుజాత-యుగేందర్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న నూతన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పూర్తి అవ్వడంతో బుధవారం వారి గృహ ప్రవేశంలో పాల్గోని రిబ్బన్ కట్ చేసి లబ్ధిధారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, జిల్లా ఎస్క్యూటివ్ మెంబెర్ తాళ్లపల్లి కుమారు, ఉపసర్పంచ్ దొంతల రాకేష్,ఎక్స్ సర్పంచ్ మెడగొని సతీష్,కాంగ్రెస్ నాయకులు పర్లాపల్లి సంపత్,లక్కమ్ ప్రభాకర్ పాల్గోన్నారు.

## అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే రసమయి ప్రత్యేక పూజలు



**విజన్ అంధ్ర, మానకొండూర్ ఏప్రిల్ 01 :**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలంలో బుధవారం భక్తి శ్రద్ధల మధ్య శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్దేగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణంలో కొంతసేపు భక్తులతో మమేకమయ్యారు. ప్రాంత ప్రజల సుఖశాంతుల కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి

## కొండగట్టు పాదయాత్రలో ప్రమాదం

### ఐదుగురు స్వాములకు గాయాలు




**రాయికల్, ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర):**

కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్న ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామానికి చెందిన హనుమాన్ మాలధారణ స్వాములకు రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది.టీఎస్ 21 టీ 3577 నంబర్ గల ఆటో రాయికల్ వైపు వస్తుండగా,జగిత్యాల వైపు నడుచుకుంటూ వెళ్తున్న స్వాములను ఢీకొట్టినట్లు సమాచారం.ఈ ఘటనలో ఐదుగురు స్వాములకు స్వల్ప గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న ఎస్ఐ సీహెచ్ సుధీర్ రావు,పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ప్రస్తుతం గాయపడిన వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

# కుమ్మరుల మనోభావాలను దెబ్బతీసేలా పాటలో ఉన్న మాటల్ని తొలగించాలి



**జగిత్యాల ఆర్ సి (విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 01**
జానపద గాయకుడు రచయిత మల్లిక తేజ చిత్రీకరించిన పాటలు కుమ్మర మహిళలను కించపరిచేలా ఉన్న పదాలను తొలగించి కుమ్మర సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని శాలివాహన కుమ్మరి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ జిల్లాకు చెందిన గాయకుడు రచయిత మల్లిక్ తేజ గుణ గుణ నడిచే టైటిల్ తో కూడిన పాటను చిత్రీకరించి యూట్యూబ్ ఛానల్ లో జానపద గేయాన్ని అప్లోడ్ చేశాడని, సదరు పాటలో కుమ్మరి కులానికి చెందిన మహిళలు యువతులను కించపరిచేలా పదాలు ఉన్నాయని ఇప్పటికే ఈ పాట పలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్నాయని ఈ పాట వల్ల కుమ్మరుల మనోభావాలు దెబ్బతిన్నయని, సమాజంలో మహిళలు వివక్షను ఎదుర్కొనే విధంగా పాటలో పొందుపరిచిన పాదాలను గాయకుడు వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేసిన వీడియోలను తొలగించి కుమ్మరి సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. సంబంధిత పదాలను తొలగిస్తావే వర్గాన్ని ఏ కులాన్ని కించపరచడం తన అభిమానం కాదని కుమ్మరి కులానికి చెందిన పదాలను పాటలోంచి తొలగించిన తర్వాతనే పాటను విడుదల చేస్తానని ఈ సందర్భంగా గాయకుడు రచయిత మల్లిక్ తేజ ఇదే సమావేశంలో పేర్కొన్నారు. శాలివాహన కుమ్మరి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ ,జిల్లా రాజకీయ విభాగం అధ్యక్షుడు కేశేటి రమేష్ ,కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి-శ్రీనివాస్, మోండయ్య,గంగారెడ్డి , గంగాధర సత్యం ఏనుగంటి జనార్ధన్, కోరేపు రాజ్ కుమాం

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో
## - 3న హుజూరాబాద్ పట్టణ బంద్ కు పిలుపు
### - డంపింగ్ యార్డు రద్దు చేయాలని డిమాండ్

**విజన్ ఆంధ్ర, హుజురాబాద్ (ఏప్రిల్ 01)**
హుజురాబాద్ సమీపంలోని సిర్సపల్లి లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు ( ఔజు) వెస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు వల్ల పరిసరాల్లోని 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వరకు విష వాయువులు ప్రభలి గాలి , నీరు, ఆహారం కలుషితమై శ్వాసకోస వ్యాధులు, క్యాన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తద్వారా ఈ ప్రాంతంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. హుజూరాబాద్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల హుజురాబాద్ బంద్ కు పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వం తీసుకున్న డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టినట్లయితే ఈ ప్రాంతంలోని 20 కిలోమీటర్ల దూరం వరకు గాలి, నీరు, పంటలు కాలుష్యమై మనుషులతో పాటు వృక్ష, జంతు సంపద నసిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఆవులు, గేదెలు పాలు త్రాగడం, మేకలు, గొర్రెల మాంసం తినడం, కూరగాయలు. ఆకు కూరలు తినడంతో అనేక రకాల వ్యాధులు సోకి మనుషులు, పశు, వృక్ష సంపద నాశనం అవుతుందన్నారు. పాడి పంటలతో వర్ధిల్లుతున్న ఈ ప్రాంతంలోని ప్రజలు వలస వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. 10 రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ప్రజలు నిరసన దీక్షలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో దారుణమన్నారు. గురువారం ఉదయం డంపింగ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ప్రభుత్వం డంపింగ్ యార్డు రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 3 న తలపెట్టిన పట్టణ బంద్ కు ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.





## అల్గునూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**తిమ్మాపూర్ (విజన్ ఆంధ్ర) మార్చి 1**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రాన్ని (టీజీఎస్ బ్ల్యూ ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్) ను బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల తరగతి గదులను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా బోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు ఎలా చదువుతున్నారు.. విద్యా బోధన ఎలా ఉంది.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా... బ్రేక్ ఫాస్ట్ ఫుడ్ మంచిగా పెడుతున్నారా..అనిజిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా ప్రిపేర్ అవుతున్నారు. పదవ తరగతి తర్వాత ఏ గ్రూపులు తీసుకుంటారు.. ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్ లో ఏ గ్రూపులపై ఆసక్తి ఉంది అని తెలుసుకున్నారు. విద్యాబోధన ఎలా ఉంది.. ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. గురుకులంలో ఉపాధ్యాయులు చక్కగా విద్యను బోధిస్తున్నారని బ్రేక్ ఫాస్ట్ ఫుడ్ మెనూ ప్రకారం మంచిగా పెడుతున్నారని జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ తరగతి గదులతో పాటు వాష్రూమ్స్, కిచెను, డైనింగ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. కూరగాయలను బియ్యము ఇతర సామాగ్రిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ డిడి, ప్రిన్సిపాల్ కు పలు సూచనలు చేశారు. గురుకులంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయ బృందం కటోరంగ శ్రమించాలన్నారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను బోధించి మంచి పేరు తీసుకురావాలన్నారు. వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య పరంగా ఏ అవసరం ఉన్న వెంటనే స్పందించాలని ఆదేశించారు. గురుకులం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గురుకులంలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం లేకుండా క్లీన్ గా ఉంచుకోవాలనీ, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం బ్రేకు ఫాస్ట్ భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రిన్సిపాల్ కు సూచించారు. విద్యార్థులకు ఏ లోటు రాకుండా అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ తిరుపతిరావు స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జీపీ, మహిళా సంఘ భవనాలకు భూమిపూజ

మల్యాల, ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర):
చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆద ర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం మల్యాల మండలం ఓబులపూర్ గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన నిధులతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవ నానికి మరియు మహిళా సమాఖ్య మహిళా సంఘ భవన నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ మరియు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామస్తులకు మెరుగైన పాలన అందించేందుకు, అత్యాధునిక వసతులతో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.